ANDHRA BHOOMI Regd. No. H/SD-6.
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

ఉదయం

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

కాలమ్ (249 సె. మీ వరకు)	సెం.మీ.	రు. 6/-
కంట్రాక్టు (250 సె. మీ 12 నెలలు)	"	రు. 4/-
ప్రాస్పెక్టస్ కంపెనీ మీటింగ్స్, పబ్లిక్ నోటీసు, టెండర్ నోటీసులకు	"	రు. 8/-
వైర్మన్ స్పీట్	"	రు. 7/-
కాలమ్ పానల్		రు. 40/-
కంట్రాక్టు (26పానల్స్×12నెలలు) పానల్		రు. 30/-

బి. ఇ. ఎస్. ఎస్—సర్‌చార్జి 20%

వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్.

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	7-50	8-10	8-70
మూడు నెలలకు	22-50	24-30	26-10
అర్ధ సంవత్సరానికి	45-00	48-60	52-20
సంవత్సరానికి	90-00	97-20	104-40

వివరాలకు:— సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" 36, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-3. ఆం.ప్ర.

సంపుటి : 17 సంచిక 119 * సికింద్రాబాద్ 30-1-1977 ఆదివారం * 8 పేజీలు 25 పైసలు

కాంగ్రెస్ టికెట్లు యువకులకే హెచ్చుగా లభించే అవకాశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 29

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో యువతరం పోటీలో అత్యంత ప్రముఖపాత్ర నిర్వహించనున్న దృష్ట్యా అటు కాంగ్రెస్ పార్టీ, ఇటు ప్రతిపక్షాలు కూడా యువతరంపైననే తమదృష్టిని కేంద్రీకరిస్తున్నాయి.

కాంగ్రెస్‌లోనూ ఇతర పార్టీలలోనూ ఇంతవరకూ పాతతరం నాయకులే ప్రముఖపాత్ర వహిస్తున్నా కాంగ్రెస్‌లో మాత్రం పాతతరానికీ, కొత్త తరానికీ మధ్య అగాధం ఏర్పడి పార్టీ విజయావకాశాలు కుంటుపడకుండా చేయగలిగేట్టు ఇటీవల శ్రీ సంజయ్‌గాంధీ జాతీయ నాయకుడుగా యువతరం దృష్టిని విశేషంగా ఆకర్షించారు. ప్రతిపక్షాలలో మాత్రం జాతీయ స్థాయిలో యువతరం నాయకులెవ్వరూ లేకపోవడం, పాత తరం నాయకులకు యువతరంతో పాన్విహిత్యం లేకపోవడం పెద్దలోటుగా ఉన్నది.

ఎన్నికల్లో యువతరం వహించనున్న ప్రాముఖ్యాన్ని దృష్టిలో ఉంచుకొనే కాబోలు కాంగ్రెస్‌పార్టీ గత సంవత్సర కాలంగా శ్రీ సంజయ్‌గాంధీ నాయకత్వంలో యువతరాన్ని సంఘటిత పరచడానికి గట్టి కృషి చేసింది.

యువతరం వారుకూడా ఈవిషయాన్ని గమనించి ఎన్నికల్లో పోటీ చేయడానికై కాంగ్రెస్ టిక్కట్టును కోరుతూ దరఖాస్తులు పెట్టుకుంటున్నారు.

రాష్ట్రంలోని 42 లోక్‌సభ స్థానాలకు పోటీ చేయడానికై ఇంతవరకు అందిన సుమారు 700 దరఖాస్తులలో మూడవవంతు దరఖాస్తులు యువతరంవారు పంపినవేనని యువజనకాంగ్రెస్ వర్గాలవారు చెప్పారు.

ఎన్నికలలో పోటీచేసే ఉద్దేశ్యంతో ఇప్పటికే యువజన కాంగ్రెస్ నాయకులు తమ దరఖాస్తులను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి పంపుతూనే ఉన్నారని వారు తెలియజేశారు.

రాష్ట్రంనుండి పోటీచేసే అభ్యర్థుల ప్రాథమిక జాబితాను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రదేశ్ కాంగ్రెస్‌అధ్యక్షుడు తమ ప్రత్యేక దూతద్వారా ఢిల్లీకి పంపారన్న వార్త ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి ఖండించారు.

దరఖాస్తులు ఇప్పటికీ అందుతూనే ఉండగా జాబితాను ఢిల్లీకి పంపడం ఎలా జరుగుతుంది? అని ఆయన ప్రశ్నించారు.

దరఖాస్తులను నియోజకవర్గాల ప్రకారం వేరుచేసినతర్వాత సోమవారంనాడు ఆ దరఖాస్తుల జాబితాను ముఖ్యమంత్రి నగరానికి వచ్చిన తర్వాత ఆయనకు అందజేయడం జరుగుతుందనీ. ముఖ్యమంత్రి ఆ రాత్రే ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు, కార్యదర్శులతోబాటు ఢిల్లీచేరతారనీ వారు అన్నారు.

ముఖ్యమంత్రి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాష్ట్రం నుండి పోటీచేసే కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాకు సోమవారం రాత్రి ఢిల్లీలో తుదిరూపం ఇస్తారని తెలుస్తున్నది.

ఎన్నికలు మార్చిలో జరుగనున్న దృష్ట్యా ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంనుండి వచ్చినవారి అభిప్రాయాలనూ సేకరిస్తున్నారు. అంతేకాక ముఖ్యమంత్రి పదవీబాధ్యతలు స్వీకరించినప్పటి నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోనూ పర్యటిస్తూ అన్ని నియోజకవర్గాలకు చెందిన పరిస్థితులనూ బాగా అవగాహన చేసుకున్నారు. అదలా ఉండగా ఆయన కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాలను, రాష్ట్ర ప్రయోజనాలను మాత్రమే దృష్టిలో పెట్టుకొని కృషిచేస్తూతనకొకవర్గాన్నిప్రత్యేకంగా ఏర్పాటు చేసుకొనకుండా ఉండడం చేత అభ్యర్థులను ఎంపిక చేయడంలో రాష్ట్ర ప్రయోజనాలు, పార్టీ ప్రయోజనమే ప్రాముఖ్యం వహిస్తాయనీ ఇది ఆయన మాటకు ప్రత్యేకమైన విలువను సంపాదించి పెట్టగల్గుతుందనీ వారు అన్నారు.

ఇదిలా ఉండగా రాష్ట్రంలోని 90 వేల పోలింగ్ స్టేషన్లలో ఒక్కొక్క పోలింగ్ స్టేషన్‌లోనూ సుమారు 800 మంది వోటు

(మిగతా 2 వ పేజీలో)

సంస్కారం

న్యూఢిల్లీ, జనవరి 29 (సమాచార్)
ఢిల్లీలోని దంతవైద్యుడు డాక్టర్ వసుదేవ్ రాత్రా నేడిక్కడ ఫ్లైయర్ జీలిందిన తన తండ్రి మృతదేహానికి మామూలుగా అందరూ చేసేరీతిగా కాక మరోరీతిగా సంస్కారం చేశారు.

డాక్టర్ రాత్రా తన తండ్రి మృతదేహాన్ని భారతీయ వైద్య విజ్ఞాన సంస్థ శారీరక భాగాల సంరక్షణ శాఖలో విద్యార్థుల అధ్యయనానికై విరాళంగా ఇచ్చారు.

ప్రధానికి మద్దతుగా ఎన్నికల ప్రచారానికై విద్యార్థులకు పిలుపు

న్యూఢిల్లీ, జనవరి 29

లోక్‌సభ ఎన్నికల్లో విద్యార్థులు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి మద్దతుగా కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికై ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని యువజన కాంగ్రెస్ విద్యార్థి విభాగం నాయకుడు శ్రీ దీపక్‌మల్హోత్రా నేడు విద్యార్థులకు పిలుపునిచ్చారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని ప్రతిపక్ష నాయకులు ఈ నెల 28న ఢిల్లీ లో కలుసుకొని చర్చలు జరిపినప్పటి దృశ్యం

రాజకీయాలలో ఉన్నత విలువల పునరుద్ధరణకు ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 29

దేశంలో రాజకీయాలను ప్రస్తుత స్థితి నుండి ఉన్నతస్థాయికి గొనిపోవలసిన ఆవశ్యకత గురించి ప్రధాని ఇందిరాగాంధీ నేడు వివరించారు.

నేడు ప్రజాస్వామ్యంపేరుతో కొందరు అవలంబిస్తున్నది స్వేచ్ఛకాదనీ అదివిశృంఖలత్వమనీ ప్రజాస్వామ్యంలో ప్రజలకు హక్కులతోబాటు బాధ్యతలు కూడా ఉంటాయనీ ఆమె అన్నారు.

"నిరాధారమైన ఆరోపణలు చేస్తూ అదే పనిగా వదంతులు ప్రచారం చేయడమే రాజకీయాలను కుంటున్నారు. దీనివల్ల రాజకీయరంగంలో విలువలు పతనమవుతున్నాయి. మహాత్మా గాంధీ మొదలగు మహానాయకులు బోధించిన ఉన్నత స్థాయికి ఈ రాజకీయాలను తీసుకొని వెళ్ళవలసిన అవసరం ఉన్నది." అని ఆమె నేడు అధికార నివాస గృహం వద్ద ఒక పెద్ద సమూహాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ చెప్పారు.

"మనం నిఖార్సుగా ఉన్నాము. ఒక అడుగు తప్పుపడినా ప్రమాదం తప్పదు" అని ఆమె హెచ్చరించారు.

పంజాబ్ మంత్రి రాజీనామా

చండీగఢ్, జనవరి 29 (సమాచార్)
పంజాబ్ గృహవసతిశాఖ సహాయమంత్రి శ్రీమతి గురుబ్రిందర్‌కౌర్ నేడు తమ పదవికి రాజీనామా చేశారు.

ముఖ్యమంత్రి శ్రీజైయిల్‌సింగ్‌నలహాపై గవర్నర్ ఎమ్.ఎమ్. చౌధరి ఆమె రాజీనామాను ఆమోదించారు.

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి పథకం

హైదరాబాద్, జనవరి 29

రానున్న లోక్‌సభ ఎన్నికలలోకాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి ప్రచారం జరుపడం కోసం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘానికి విస్తృతమైన కార్యక్రమం అందచేశానని, అది పరిశీలనలో వుందని రాష్ట్ర ఆర్థికమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ పీదరల రంగారెడ్డి నేడు తెలిపారు.

పూర్వపు ఎన్నికలవలెకాక, ఈసారి సమయం తక్కువగావుందిగనుక, కాంగ్రెస్ అభ్యర్థుల తుది నిర్ణయంకోసం వేచివుండకుండా కాంగ్రెస్‌పార్టీ వెంటనే 42 లోక్‌సభ నియోజకవర్గాలలో ప్రచారం ప్రారంభించాలని, రాష్ట్ర కాంగ్రెస్ సంఘం ప్రధాన కార్యాలయంలో ఎన్నికల కార్యక్రమం కోసం ఐదుగురు సీనియర్ కాంగ్రెస్ నాయకులతో ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ సంఘం అధ్యక్షుల మార్గదర్శకత్వంలో ప్రత్యేక ఉన్నతాధికార విభాగాన్ని నియమించాలని తాను సూచించినట్లు శ్రీరంగారెడ్డి అన్నారు. ఈ కేంద్ర విభాగం కింద విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, కర్నూలు, వరంగల్‌లలో ఐదు ప్రాంతీయ విభాగాలు నెలకొల్పాలని, ఈ విభాగాలను చెరి ముగ్గురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ మంత్రి పర్యవేక్షణలో నిర్వహించాలని ఆయన అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:—

మూడవ అంచెలో నియోజకవర్గానికి కేంద్రప్రదేశంలో నియోజకవర్గ ప్రచార సంఘం నెలకొనాలి. దీనిని జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సీనియర్ మంత్రి, అభ్యర్థి పర్యవేక్షణలో పనిచేయాలి. ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలో ఏడు విధానసభ నియోజకవర్గాలుంటాయి. ఈ ప్రతి నియోజకవర్గాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, బ్లాక్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, స్థానిక కాంగ్రెస్ నాయకుడుగల సంఘం స్థానిక ఎం.ఎల్.ఎ ఆ ప్రాంతం మాజీఅధ్యక్షుని పర్యవేక్షణలో పని చేయాలి.

ఈ నాలుగంచెల ఎన్నికల ప్రచార విధానాలు విలంబంలేకుండా ఏర్పడిఉండాలి పోస్టర్లు, సినిమా స్లైడ్లు, మైకులు, వాహనాలు, ముస్సగు సాధనాలతో ఫిబ్రవరి 10 నుండి పని ప్రారంభించాలి.

కేంద్ర ప్రచార విభాగం ఎన్నికల ప్రణాళిక ముద్రణ, ప్రధాని ప్రసంగాల ముద్రణ, నియోజక వర్గాలకు అభ్యర్థన, ప్రతివారం సమాచార పత్రాల ప్రకటన, కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతాలు ముస్సగు వాటిని సరఫరా చేయాలి. నియోజకవర్గ సంఘాలు ప్రతివంచెల ప్రచారాన్ని ఎప్పటికప్పుడే కరపత్రాలు, ప్రచారకకరపత్రాలు ముద్రించాలి.

అంతేకాక, గ్రామఫోన్ రికార్డులు, జనాన్ని ఆకర్షించే సినాదాల స్లైడ్లు, ప్రధాని ఫొటోలతో పిరింట్లు ముస్సగువని రాష్ట్రంలోని ప్రతి సినిమా థియేటర్లలోను చేయాలి.

ఎన్నికల చిహ్నంతో వున్న పోస్టర్లను ముద్రించి సరఫరా చేయాలి. రకరకాల సైజుల పోస్టర్లను అభ్యర్థి పేరుతో నియోజక వర్గ ప్రచార సంఘం ముద్రించాలి.

ప్రచార సభలలో ప్రసంగించే వారి జాబితాతో తీవ్ర ప్రచారం ఫిబ్రవరి 20వ తేదీ నుండి ప్రారంభం కావాలని, పాటలు నాటకాలు, వీధి భాగవతాలు, బుర్రకథలు మొదలైన సంప్రదాయిక ప్రచార సాధనాలు వినియోగించుకోవాలని శ్రీ రంగారెడ్డి సూచన చేశారు.

ఈ విషయమై శ్రీ రంగారెడ్డి ముఖ్యమంత్రితోను, రాష్ట్ర కాంగ్రెస్ సంఘ ప్రముఖులతోను చర్చలు జరిపారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బేగ్ ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ, జనవరి 29 (సమాచార్)
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ మిర్జా హమీదుల్లాబేగ్ నేడిక్కడ రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఉత్సవంలో ప్రమాణ స్వీకారం చేశారు.

రాష్ట్రపతి సమక్షంలో ఈ ప్రమాణ స్వీకారం జరిగింది.

ఉపాధ్యక్షుడు శ్రీ బి.డి. జెట్టి, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టున్యాయమూర్తులు ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ఈ ఉత్సవానికి హాజరైనారు.

చేనేత, పట్టువస్త్రాలపై అమ్మకంపన్ను మినహాయింపు ఉత్తర్వు సవరణ

హైదరాబాద్, జనవరి 29

ధర్మవరం పట్టు మాస్టర్ వీవర్ల సంఘానికి చెందిన ప్రతినిధివర్గం ఆర్థిక, వాణిజ్యశాఖ మంత్రి శ్రీ పి. రంగారెడ్డిని కలుసుకొని 1976 సెప్టెంబర్ 1వ తేదీ నుండి చేనేత పట్టు వస్త్రాలపై అమ్మకం పన్ను మినహాయించాలని కోరగా మంత్రి దానికి సమ్మతించి 1976 సెప్టెంబర్ 29వ తేదీ ప్రభుత్వపు ఉత్తర్వును 1976 సెప్టెంబర్ 1వ తేదీనుండి అమలులోకి వచ్చేవిధంగా ఉత్తర్వులు జారీచేస్తారని హామీయిచ్చారు. దీనివల్ల ఈ ప్రభుత్వ ఉత్తర్వు 1976 సెప్టెంబర్ 29వ తేదీ బదులు సెప్టెంబర్ 1వ తేదీ నుండి అమల్లోకి వస్తుంది.

ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకపు పన్ను (సవరణ) చట్టం 1976 ప్రకారం ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకపు పన్నులోని నిబంధనలను సవరించారు. దీనివల్ల 1976 సెప్టెంబర్ 1 వ తేదీ నుండి చేనేత పట్టు వస్త్రంపై అమ్మకపు పన్ను చెల్లించవలసి వుంటుంది. ఈ పన్ను నుండి చేనేత పట్టువస్త్రాన్ని మినహాయించాలని అభ్యర్థనలు వచ్చిన దృష్ట్యా ప్రభుత్వం ఈ విషయాన్ని పునఃపరిశీలించి 1976 ఆగస్టు 20 వ తేదీన రెవిన్యూశాఖ ఉత్తర్వు సంఖ్య 1005 ప్రకారం మగ్గాలపై నేసిన స్వల్పమైన పట్టువస్త్రాన్ని అమ్మకం పన్ను చెల్లింపు నుండి మినహాయించారు.

అమ్మకం పన్ను అధికారులు 1976 సెప్టెంబర్ 1 వ తేదీ నుండి అక్టోబర్ 21వ తేదీ వరకు అమ్మకపు పన్ను చెల్లించాలని పట్టుపడుతున్నారనీ. ఈ పన్ను విధిస్తూ జారీ చేసిన ఉత్తర్వు తేదీ 1976 సెప్టెంబర్ 1 వ తేదీ నుండి ఈ మినహాయింపును వర్తింప జేయాలని ప్రతినిధి వర్గం కోరింది.

శ్రీ రంగారెడ్డి ఈ కోరికను మన్నించి 1976 సెప్టెంబర్ 1 వ తేదీ నుండే మినహాయింపును వర్తింపచేస్తామని ప్రతినిధి వర్గానికి హామీ యిచ్చారు.

ఫెర్నాండెజ్‌కు న్యాయవాదితో ఇంటర్వ్యూ

న్యూఢిల్లీ, జనవరి 29 (సమాచార్)
బరోడా డైనమైట్ కేసులో నిందితులయిన శ్రీ జార్జి ఫెర్నాండెజ్‌కు, మరి ఇరవై మందికి వారి న్యాయవాదిని కలుసుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు కేంద్ర ప్రభుత్వ న్యాయవాది శ్రీ హరీశ్ చంద్ర నేడు ఢిల్లీహైకోర్టులో న్యాయమూర్తి ఎస్. ఎస్. గిల్‌కు చెప్పారు.

తూర్పుడెల్టాలో బరీఫ్‌పంటకు గోదావరి నీటి సరఫరా

రాజమండ్రి, జనవరి 29 (సమాచార్)
ఈసారి బరీఫ్ సీజన్ నుండి తూర్పు డెల్టా ప్రాంతానికి కూడా గోదావరి జలాలు సరఫరా చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు ఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

ధవళేశ్వరం ఆనకట్ట మరమ్మతు పని మే 15వ తేదీలోగా పూర్తవుతుందనిఆయన చెప్పారు. ఈ ఇంజినీర్లవల్ల సెప్టెంబర్‌లో ఆనకట్టకు గండి పడింది.

కొత్త ఆనకట్టపని వేగంగా సాగుతున్నదని ఆయన చెప్పారు. మధ్యడెల్టా, పశ్చిమ డెల్టా ప్రాంతాలకు నీటి సరఫరా సంతృప్తికరంగా సాగుతుందనీ, వేసవి కాలంలో కూడా ఇదే విధంగా కొనసాగుతుందనీ ఆయన చెప్పారు.

తూర్పు, పశ్చిమడెల్టా కాలువల మరమ్మతు పని శీఘ్రగతిన సాగుతున్నదనీ నాలుగువేలమంది కార్మికులు పనిచేస్తున్నారనీ దీనికి మొత్తం 70 లక్షల రూపాయలు వ్యయమవుతాయనీ ఆయన వివరించారు.

హిందుస్తాన్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ వారి రాళ్లు పగల గొట్టే యంత్రాలకు ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి పై విధంగా చెప్పారు.

ఆయన అంతకు ముందు ధ్యారేజిని తనిఖీచేసివచ్చారు.

భారత-బంగ్లాదేశ్ సరిహద్దులపై తిరిగి ఏప్రిల్‌లో చర్చలు

కలకత్తా, జనవరి 29 (సమాచార్)
భారత-బంగ్లా సరిహద్దు సమస్యలపై చర్చలను కొనసాగించడానికి ఇరుదేశాలూ అంగీకరించాయి. తదుపరి చర్చలను ఢిల్లీలో వచ్చే ఏప్రిల్‌లో జరపాలని నిర్ణయించారు.

సరిహద్దు సమస్యలపై ఢాకాలో ఇరుదేశాల ప్రతినిధి వర్గాల మధ్య మూడు రోజులపాటు జరిగిన చర్చలు నేడు ముగిశాయి. చర్చలలో పాల్గొన్న భారత ప్రతినిధి వర్గం నాయకుడు సరిహద్దు భద్రతా దళం డైరెక్టర్ జనరల్ శ్రీ అశ్వనీకుమార్ ఢాకా నుండి కలకత్తా వచ్చిన అనంతరం విలేకరులకు ఈ సంగతులు తెలియజేశారు.

బంగ్లాదేశ్ సైనిక పాలనాయంత్రాంగం ప్రధానాధికారి మేజర్ జనరల్ జియా వుర్‌రహమాన్‌తో ఆయన ఢాకాలో సుమారు 35 నిమిషాలసేపు చర్చించారు.

సాంస్కృతిక వ్యవహారాలకు విడిగా డైరెక్టరేట్ స్థాపనకు యోచన

హైదరాబాద్, జనవరి 29 (ఎ. ఎన్. ఎస్.)
సాంస్కృతిక వ్యవహారాలకు ప్రత్యేక డైరెక్టరేట్‌ను నెలకొల్పడం విషయమై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఈ డైరెక్టరేట్‌లో పాఠశాల విద్యాడైరెక్టరేట్‌లోని, సమాచార, ప్రచారశాఖ డైరెక్టరేట్‌లోని సాంస్కృతిక విభాగాలు, రాష్ట్రంలోని వివిధ అకాడమీలు, సంగీతకళాశాలలు విద్య, సాంస్కృతిక వ్యవహారాలశాఖకు సచివాలయంలో అనుబంధంగావున్న సాంస్కృతిక వ్యవహారాల విభాగం నిర్వహించే విషయాలు వుంటాయి.

సాంస్కృతిక వ్యవహారాలకు ప్రత్యేకంగా డైరెక్టరేట్ వుండాలని ప్రతిపాదనను నిరుడు విద్యా శాఖా మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు చేశారు. ఈ డైరెక్టరేట్ వివిధ సాంస్కృతిక విషయాల నిర్వహణను సమన్వయ పరచడమేకాక, పనులు రెండు రెండుసార్లు జరుగడం తొలగించి పొదుపు కూడా చేయగలదన్నారు

ఇటీవల నగరంలో జరిగిన రంగస్థల కళాకారుల సమావేశం ఈ డైరెక్టరేటును త్వరలో స్థాపించాలని కోరుతూ తీర్మానించడం పాఠకులకు తెలుసు.

నాగాలాండ్ పి.సి.సి అధ్యక్షునికి టిక్కెట్టు

దిమాపూర్, జనవరి 29 (సమాచార్)
నాగాలాండ్‌లో గల ఒకే ఒక్క లోక్‌సభ స్థానానికి ఆ రాష్ట్ర పి.సి.సి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ హాకిపే సేమా కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపికయ్యారు.

సి. పి. ఐ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

అస్కా, (ఒరిస్సా) జనవరి 29 (సమాచార్)
స్వాతంత్రోద్యమ కాలంలో బ్రిటిష్ వారికి మద్దతుగా నిలవడమేకాక మహాత్మా గాంధీని సామ్రాజ్యవాద ప్రతినిధిగానూ, ప్రజావ్యతిరేకిగానూ చిత్రించిన సి.పి.ఐ. పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శ్రీ సంజయ్‌గాంధీ నేడిక్కడ ప్రజలకు హెచ్చరించారు.

సి.పి.ఐ.కి మంచి బలం ఉన్న అస్కా నియోజకవర్గంలో జరిగిన బహిరంగ సభలో శ్రీ సంజయ్‌గాంధీ నేడుప్రసంగిస్తూ పై హెచ్చరిక చేశారు.

కొందరు యువజన కాంగ్రెసును ఐదు సూత్రాల కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తున్నారనీ, వారికి కేవలం అబద్ధాలు ప్రచారం చేయడం ఒక్కటే కార్యక్రమమనీ శ్రీ సంజయ్‌గాంధీ అన్నారు.

కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ ఆశయాలు ఒకటేననీ, పేదల కష్టాలు తీర్చడమే ఈ ఆశయాలలో ముఖ్యమైనదనీ, ఆయన అన్నారు.

కాంగ్రెసు, యువజన కాంగ్రెసును వ్యతిరేకించేవారు దేశంలో దారిద్ర్యాన్ని కలకాలం కొనసాగేట్టు చేయాలనీ, పేదలను ఎప్పటికీ తమ ప్రయోజనాలకై వినియోగించు కోవాలని చూస్తున్నారనీ ఆయన అన్నారు.

వి. బి. రాజు నాయకత్వాన ఎన్నికల ప్రచార కమిటీ

న్యూఢిల్లీ, జనవరి 29 (సమాచార్)
వచ్చే లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రచార కార్యక్రమాల నిర్వహణకు ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బి. రాజు (ఎం.పి.) నాయకత్వాన నలుగురు సభ్యులతో ఒక కమిటీని అఖిల భారత కాంగ్రెస్ సంఘం నియమించింది.

ఎ. ఐ. సి. సి. సంయుక్త కార్యదర్శి శ్రీమతి మార్గరేట్ అల్వా (ఎం.పి.) ఈ కమిటీకవీనర్‌గా ఉంటారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ యశ్‌పాల్‌కపూర్, శ్రీ షోబెనిగర్ కమిటీలోని ఇతర సభ్యులు.

గత రాత్రి ఇక్కడ జరిగిన ఎ.ఐ.సి.సి. కార్యవర్గ సభ్యుల సమావేశంలో పార్టీ అధ్యక్షుడు శ్రీ డి.కె. బారువా ఈ కమిటీని నియమించారు. ఈ కమిటీ తొలి సమావేశంకూడ గతరాత్రి జరిగింది.

ఢిల్లీప్రాంతంలో ఈదురగాడ్పులు

న్యూఢిల్లీ, జనవరి 29
ఢిల్లీలోనూ పరిసర ప్రాంతాల్లోను మిక్కుటమైన చలిగాడ్పులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.

సోమవారం నుండి చలిక్రమంగా తగ్గవచ్చునని వాతావరణ విభాగం వారు అన్నారు.

పోటీ చేయాలని బారువాపై ఒత్తిడి

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)
న్యూఢిల్లీ, జనవరి 29

లోక్‌సభ ఎన్నికలలో పోటీచేయాలని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బారువాను అస్సామ్ పి. సి. సి అధ్యక్షులు లలిత కుమార్ దోలే, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సి. సిన్హాఒత్తిడిచేస్తున్నట్టు తెలిసినది. దిబ్రూగఢ్ నియోజకవర్గంనుండి పోటీ చేయాలని వారు కోరుతున్నారు.

అధిష్ఠానవర్గం అభీష్టానుసారం తాను నడచుకుంటానని బారువా చెప్పారు. కాబట్టి తాము ప్రధానినే కలుసుకొని ఆమెకే విజ్ఞప్తి చేస్తామని వారు ఉభయులు చెప్పారు.

ప్రజలవద్దకు వెళ్లడానికి ప్రతిపక్షపార్టీల జంకు

భువనేశ్వర్, జనవరి 29 (సమాచార్)
ప్రజల వద్దకు వెళ్ళడానికి ప్రతిపక్షాలు నేడు జంకుతున్నాయని యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీ సంజయ్‌గాంధీ అన్నారు.

ఎన్నికలు జరపాలని నిర్ణయించనంతకాలం ఎన్నికలు జరపాలని ఈ పార్టీలు గోలపెట్టాయనీ ఇప్పుడు ఎన్నికల విషయం ప్రకటించిన తరువాత తగిన వ్యవధిలేదనీ, తాము సిద్ధంగా లేమనీ ఏవేవో సాకులు చెబుతున్నాయనీ శ్రీ సంజయ్‌గాంధీ నేడు ఇక్కడ బహిరంగ సభలో అన్నారు.

ఈ పార్టీలకు కార్యక్రమంగానీ, ఎన్నికల ప్రణాళికగానీ ఏదీ లేదనీ శ్రీ సంజయ్‌గాంధీ అన్నారు. వారికిఉన్నదంతా ఒకటే ఒక కార్యక్రమం. కాంగ్రెస్ చెప్పిన ప్రతిదాన్నీ వ్యతిరేకించడం అదొక్కటే వారి కార్యక్రమం.

జంటనగరాలలో 46 రోడ్ల మరమ్మతు

హైదరాబాద్, జనవరి 29
వచ్చేవర్షాకాలంనాటికి జంటనగరాలలో 46 రోడ్లను మరమ్మతు చేస్తాం. నగర మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి శ్రీ నరేంద్ర బూరర్ నేడిక్కడ డక్కన్ క్రానికల్ విలేకరులకు వెల్లడించారు. ఈ 46 రోడ్లలో నగంపైగా రోడ్లమరమ్మతు వచ్చే మార్చిలోగా ముగుస్తుంది.

రోడ్లపై వాహనాలు కదుపుతూ లేకుండా పెత్తగా సాగిపోవడానికి వీలుగా తొమ్మిది వంతెనల మందట గల రోడ్లు నిర్మిస్తాడు.

వేడుక బేళాల మహాసివేత

హైదరాబాద్, జనవరి 29
మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జంటనగరాలలోని కబేళాలు, మాంసం దుకాణాలు మూసివేస్తారు.

ఫిరాయింపు నిరోధక చట్టం సవరణ

న్యూఢిల్లీ, జనవరి 29 (సమాచార్)
ఫిరాయింపు నిరోధక చట్టం సవరణ బిల్లు ఈ సమావేశాలలో ప్రవేశపెడతారని ఆశిస్తున్నట్టు కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ హరిరామ్ జగ్జీవన్ నేడిక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

గుజరాత్ పి.సి.సి. తీర్మానం

అహమదాబాద్, జనవరి 29 (సమాచార్)
గుజరాత్ నుండి పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులను ఎంపికచేసే బాధ్యతను, గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కాంతిలాల్ ఘియా, ముఖ్యమంత్రి శ్రీ మాధవసింగ్ సోలంకీలకు అప్పజెప్పింది.

గుజరాత్‌లోని 26 లోక్‌సభ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాలను వారిద్దరూ ఫిబ్రవరి 2 లోగా పూర్తి చేయాలనికోరుతూ పి.పి.సి.సి. కార్యవర్గం నేడొక తీర్మానాన్ని ఆమోదించింది.

విశాఖలో 150 ఇళ్ళు దగ్ధం

విశాఖపట్నం, జనవరి 29
వైజాగ్ వన్ టౌన్‌లో లక్ష్మీటాకీసు వద్ద నేడు అగ్నిప్రమాదం సంభవించి 150 ఇండ్లు నేలమట్టమయ్యాయి. పెక్కుమంది గాయపడ్డారు. నష్టం మొత్తం లక్షరూపాయలుంటుందని అంచనాలో తేలినది.

ధనిక వృద్ధదంపతుల దారుణహత్య

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 29

కృష్ణాజిల్లాలోని పెద్దరాయుడు తోటలో వృద్ధులు, ధనవంతులైన దంపతులిద్దరు. వారి పాలేరుకూడా నిన్న రాత్రి దారుణంగా హత్య గావింపబడినట్లు వార్త లందాయని నేడిక్కడ పోలీసు అధికారులు తెలియజేశారు.

80 సంవత్సరాల ధనికుడు శ్రీ చెన్నపున్నయ్య, 75 సంవత్సరాల వయస్సుగల ఆయన భార్య వారి ఇంటివరండాలో హత్యగావింపబడినారు. 50 సంవత్సరాల వయస్సుగల వారి పాలేరును హంతకులు గొడ్డళ్లతో కాళ్లు చేతులు కట్టి, నోటిలో గుడ్డలుతుక్కి హత్యచేసి పారి

పంచాంగం

ఆదివారం, జనవరి 30

సర్వశ్రీ దాంద్రమాన నలవము సంవత్సరం మాఘ శుద్ధ ఏకాదశి దినార్ధరాత్రముదు పూర్తి రోహిణీ నక్షత్రం గం. 7.00 నిముల వరకు తరువాత మృగశిర నక్షత్రం ఉదయం గం. 10.05 నిముల నుండి గం. 11.42 నిముల వరకు.

దినమంతయు సర్వసాధారణముగా నుండును.

ఉదయము ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకు, గృహప్రవేశ యంత్ర మాట్రుకలకు, శుభము.

మధ్యాహ్న సాయంసమయములు వ్యాపారపు ఒప్పందములకు గృహములు భూములు కొనుగోలు చేయుటకు బహిరంగ సభలకు శుభము.

వ్యాపారరంగం:- నిండి, అంగారకులు స్థానము, పెద్ద దర హెచ్చును మానెడు మానెగిగలదు. ప్రత్తి, జనపనార, యదాతథముగానుండును.

ఆంధ్రభూమి

ఆదివారం, జనవరి 30

ప్రజాస్వామ్య వ్యవస్థ: ప్రతిపక్షాలు

మన దేశంలో ప్రజాస్వామ్యం గురించి పశ్చిమ దేశాలవారు తరచు వెలువరించే అభిప్రాయాలూ, చేసే వ్యాఖ్యలూ వింతగా ఉంటాయి:- ఇలాంటి వ్యాఖ్యలకు, "ఏనుగూ, ఆరుగురు అంధులూ" కథకూ సామ్యం ఉందనిపిస్తుంది:- మన ప్రజాస్వామ్యంలో ఏదో ఒక భాగాన్ని మాత్రమే తీసుకొని అభిప్రాయాలు కుమ్మరించేస్తూంటారు, తీర్పులు చెప్పేస్తూంటారు:- లోక్‌సభకు ఎన్నికలు జరపాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తీసుకున్న నిర్ణయంమీద అమెరికా పత్రికలు చిత్రమైన వ్యాఖ్యలు చేశాయి:— వాషింగ్‌టన్ పోస్ట్ పత్రిక మొన్న శుక్రవారం సంచికలో దీనిపై సంపాదకీయం వ్రాస్తూ ప్రధాని నిర్ణయాన్ని అభినందించింది:— "శ్రీమతి ఇందిరాగాంధీ అవలీలగా విజయం సాధిస్తారని పరిశీలకులు ధీమాగా అంటున్నారు:- ఎన్నిక ఫలితంపట్ల ఆమెకు ఏమాత్రం సంశయం కలిగినా ఈ నిర్ణయం తీసుకునేవారు కాదు.....ప్రతిపక్షాలవాణి సైతం గట్టిగానే వినిపిస్తున్నది:- ఏమైనా ఒకటిమాత్రం యథార్థం:- ఒక పుంజీడు దేశాలను మినహాయిస్తే తక్కిన ప్రపంచ దేశాలలో కంటె ఇండియాలో ఎక్కువ ప్రజాస్వామ్యం కానవస్తున్నది," అంటూ ఆ పత్రిక యోగ్యతాపత్రం ఇచ్చింది:- ప్రపంచంలో ప్రజాస్వామ్యానికి "మూలపుటమ్మ"గా ప్రసిద్ధిపొందిన బ్రిటన్‌లో కూడా ప్రధాని తన నానుకూల సమయం చూసుకొని ఎన్నికలు నిర్ణయిస్తారు:- ఆ హక్కు- బ్రిటిష్ ప్రధానికి పూర్తిగా ఉంది:- సమయాసమయాలు చూసుకోకుండా బ్రిటిష్ ప్రధానులెవరూ ఎన్నికలలోకి దిగరు:- అలాంటి హక్కునే ఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వినియోగించుకున్నారు:- కాబట్టి ఆమె నిర్ణయం ఏవిధంగానూ ఆక్షేపణీయం కాదు:- ఇంకా వాషింగ్‌టన్ పోస్ట్ "పుంజీడు దేశాలను మినహాయిస్తే..." అంటూ ఏదో వ్రాసింది:- మొత్తంమీద భారత ప్రజాస్వామ్యం ఆరోగ్యవంతంగానే ఉన్నట్లు కితాబు ఇచ్చింది:- న్యూయార్క్‌లోని "వాల్‌స్ట్రీట్ జర్నల్" పత్రిక కూడా అదేరోజున సంపాదకీయం వ్రాస్తూ, "ఎన్నికలు జరిపించడానికి, అత్యవసర పరిస్థితి రద్దుచేయడానికి ఇండియా ప్రధాని తీసుకున్న నిర్ణయం ఈ సంవత్సరంలో అత్యంత విశేషమైన వార్త", అంటూ, అంతటితో ఆగక, "ప్రపంచంలో కెల్లా పెద్ద ప్రజాస్వామిక వ్యవస్థగా ఇండియా పునరావిర్భవించింది," అంటూ వ్యంగ్య వైభవాన్ని ప్రదర్శించింది:- అత్యవసర పరిస్థితి రద్దు కాలేదు:- చాలావరకు సడలించటం మాత్రమే జరిగింది:- రెండింటికీ వ్యత్యాసం ఉన్నప్పటికీ స్థూలంగా ఒకటి మాత్రం నిజం:- ప్రతిపక్షాలు హుందాగా, పెద్దమనిషి తరహాగా తమప్రచారం కొనసాగించుకోవడానికి ఎలాంటి అవరోధాలూ లేవు:—

మన దేశంలో ప్రజాస్వామ్యం గురించి పాశ్చాత్యులోకానికి సరియైన అవగాహన లేదనిపిస్తుంది:- వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ ఘనంగా గెలిచి తిరిగి అధికారంలోకి వస్తుందని చెప్పడానికి జ్యోతిష్కులక్కరలేదు:- సామాన్యులకుకూడా ఆ సంగతి తెలుసును:- ప్రతిపక్షాలవారు కూడా తాము కాంగ్రెస్‌ను పోడించి అధికారాన్ని చేజిక్కించుకుంటామని ప్రగల్భాలు పలకటం లేదు:- వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలుచుకుంటామని మాత్రమే అంటున్నారు:- వాళ్ళు ప్రయత్నించి తమ బలాన్ని పెంచుకోగలిగితే మంచిదే:- ఒక సిద్ధాంత ప్రాతిపదికపై ప్రతిపక్షం ఏర్పడి బలాన్ని సంతరించుకొని బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే అధికారపార్టీ కూడా సంతోషిస్తుంది:- పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒకటి కంటె ఎక్కువ పార్టీలుండితీరాలి:- ఐతే వాటి సంఖ్య మితిమీరితే, వాటి కోలాహలం ఎక్కువై వాటి ప్రవర్తన వెర్రితలలు వేస్తే పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ దెబ్బతింటుంది:- ఎన్నికల్లో ఎక్కువ పార్టీలుంటే అంత మంచిది:- ప్రస్తుతం కాంగ్రెసేతర, కమ్యూనిస్టేతర పార్టీలు నాలుగు ఏకమై ఒకే పార్టీగా వ్యవహరిస్తున్నాయి:- పార్టీల సంఖ్య తగ్గినందుకు సంతోషమే:- పార్టీ గా వ్యవహరిస్తున్నాయి:- పార్టీల సంఖ్య తగ్గినందుకు సంతోషమే:- అధికారపార్టీకి ప్రత్యామ్నాయంగా వ్యవహరించి పరిపాలనా బాధ్యతలు చేపట్టగలిగే శక్తి తనకున్నదని ప్రజలలో విశ్వాసం కలిగించాలి:- ఇంతవరకూ అలాంటి ప్రతిపక్షం దేశంలో లేదు:- మన ప్రజాస్వామ్యంలో అది పెద్దలోటు:- ఐతే అందుకు కాంగ్రెస్‌ను విమర్శించి ప్రయోజనం లేదు:- ప్రతిపక్షాల సంఖ్యాబాహుళ్యం మన ప్రజాస్వామ్యాన్ని మొదటినుండి చిందరవందర చేస్తూ వస్తున్నవి:- ఎన్నికలకి ముందు అపద్ధర్మంగా కొన్ని పార్టీలు కలియడం, తదనంతరం మళ్ళీ విడిపోవడం పరిపాటిగా తయారయింది:- రాజకీయాలు ప్రహసనస్థాయికి దిగజారాయి:- కారకులెవరు? ప్రతిపక్షాలు ఆత్మశోధన చేసుకోవాలి:- స్వాతంత్ర్యం సిద్ధించి 30 సంవత్సరాలు గడిచినా ప్రజల్ని ఆకర్షించ గలిగే ప్రతిపక్షం ఏర్పడలేదంటే అందుకు బాధ్యులు ప్రజలూ కారు, కాంగ్రెస్ పార్టీ కాదు:- ఇవాళ అపద్ధర్మంగా కలిసిన నాలుగు పార్టీలు నిన్నటివరకు ఒకదానికొకటి చుక్కెదురు:- నాలుగు పార్టీల నాయకులూ వ్యక్తిగతంగా ఎవరికి వారు పెద్దలూ, మాన్యులూ కావచ్చును:- ఐతే వాళ్ళు కలియిక మాత్రం అసహజంగా ఉంది:- ప్రజాస్వామ్య విలువలను సంరక్షించడానికి ఇది పద్ధతికాదు:- ఇంతకూ ప్రతిపక్షమనేది త్రుటిలో నిర్మించటం అసాధ్యం:- క్రమానుగతంగా అది పెరగాలి, ప్రజాభిమానాన్ని మూటగట్టాలి:- ప్రస్తుతం ఏకమైన నాయకులకు గతం మిసిమాళభవితవ్యం లేదు:- మన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు బలిష్ఠమైన ప్రతిపక్షం అవసరమే కాని, అన్ని విధాలా అలసిపోయిన ఈ నాయకులు మాత్రం దాన్ని నిర్మించలేరు:-

కాంగ్రెస్ టికెట్లు

(1వ పేజీ తరువాయి)

చేయవలసియున్న దృష్ట్యా పోలింగ్ పర్యాట్లను గురించిన సవివరాలతో రిటర్నింగ్ అధికారు ఫిబ్రవరి 8 వ తేదీలోగా పోలింగ్ పార్టీల వారుమలో పంపుతారు.

పోటీలో నిలబడాలని గత సంవత్సరం ఆశపడ్డవారు గా ప్రకటించారు.

గత 1976 జనవరి 1 నాటికి 21 సంవత్సరాలు నిండిన పౌరులందరికీ పోటీలో నిలబడాలని కోరికగలదని ఆశపడ్డారు. ఆశపడ్డవారు ఆ వయస్సు నిర్ణయించుకోవడానికి ఆధారాన్ని పెట్టుకొనవచ్చు. అయితే వారు 1976 జనవరి 1 నాటికి 21 సంవత్సరాలు పూర్తి అయినవారై ఉండాలి

యువతరం అభ్యర్థులు

భారత యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి, నల్లకొండ శ్రీ సత్యనారాయణరావు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. శేషగిరిరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ సిహెచ్. వెంకటేశ్వరరావు కూడా నియోజకవర్గాలలో పోటీ చేయడానికి కాంగ్రెస్ టిక్కెట్టుకై దరఖాస్తు పెట్టుకున్నారు.

శ్రీ సత్యనారాయణరావు కరీంనగర్ నియోజక వర్గం నుండి శ్రీ శేషగిరిరావు మచిలీపట్నం నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి టిక్కట్లు తప్పక లభిస్తుందని యువజన కాంగ్రెస్ నాయకులు నన్నిహితులు భావిస్తున్నారు.

అభ్యర్థులను గురించి తుదినిర్ణయం తీసుకునే సమయం దగ్గరపడుతూ ఉండడం వల్ల దరఖాస్తు దారులు తరచుగా ఢిల్లీకి ప్రయాణమై వెళ్లి తమ ప్రయత్నాలు చేసుకుంటున్నారు.

నిజామాబాద్ నియోజకవర్గానికి చెందిన ప్రస్తుత సభ్యుడు తిరిగి ఆ నియోజకవర్గం నుండి పోటీ చేయడానికే సమాయత్తమవుతున్నారని విశ్వసిస్తున్నారు.

హైదరాబాద్ నియోజక వర్గం నుండి ప్రస్తుత సభ్యుడు జి.ఎస్. మేలీకోటే పోటీ చేయబోవడం లేదనీ మాజీ మంత్రులు శ్రీ మాణిక్‌రావుగాని, శ్రీమతి రోహామిస్త్రీగాని, యువజన కాంగ్రెస్‌నాయకుడు శ్రీ ఇంద్రసేనారెడ్డిగాని, శ్రీ ఆలీయావర్ జంగ్ సలీమజీగాని హైదరాబాద్ నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి టిక్కెట్టు లభించవచ్చునని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

శ్రీ ఇంద్రసేనారెడ్డికి నల్లగొండ నియోజకవర్గంనుండి పోటీ చేయడానికి టిక్కట్టు లభించవచ్చునని యువజన కాంగ్రెస్‌వర్గాలవారు అన్నారు. గోవిందరెడ్డికి నల్లగొండ సీటు ఇవ్వవచ్చునని మరి కొందరు భావిస్తున్నారు.

రాష్ట్రపతికి గిరిజనుల కానుక

న్యూఢిల్లీ, జనవరి 29 (సమాచార్)

వివిధ రాష్ట్రాలకు చెందిన గిరిజనుల ప్రతినిధులు నిన్న ఢిల్లీలో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహమ్మద్‌ను, రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌లాల్‌ను కలుసుకొని దస్తులు, విల్లమ్ములు మొదలయినవి బహూకరించారు.

వి.కె.ఆర్.వి. రావు నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 29

లోక్‌సభకు తిరిగి ఎన్నికకై పోటీ చేయబోవదని శ్రీ వి.కె.ఆర్.వి. రావు నిర్ణయించుకున్నట్లు చెప్పారు.

తెలుగు నాటకరంగానికి న్యాయవాదులఅసమాన సేవ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 29

"ఆంధ్ర నాటక రంగానికి ఉపాధ్యాయులు, న్యాయవాదులు మూల స్తంభాలని నిలిచారు. న్యాయవాద్యుగ్రేసులు మన మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రకాశం నటశేఖరులు, న్యాయవాది అయిన శ్రీ కొంతా వెంకటప్పయ్య పంతులు గొప్ప నటులు. ఇక బద్వారి రాఘవ గురించి అందరికీ తెలిసిందే" అని భారతి దళపతి వాణిశ్రీకి అధ్యక్షత వహించిన సంగీత నాటక అకాడెమీ అధ్యక్షులు శ్రీ కె.వి. గోపాలస్వామి అన్నారు.

ఈ వజ్రోత్సవం నేడు ఉదయం రవీంద్రభారతిలో జరిగింది. ఈ సందర్భంలో కళా భారతి ఔత్సాహిక నటులు ప్రదర్శించిన కృష్ణతులాభారనాటకాన్ని ఆయన ప్రశంసించి, కృష్ణపాత్ర ధరించిన ప్రముఖ న్యాయవాది శ్రీ కోరా రాఘవరావు నటనా చాతుర్యాన్ని శ్లాఘించారు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరిగిన దర్శకత్వంలో శ్రీ రాఘవరావు పెక్కు నాటకాలలో నటించారని శ్రీ గోపాలస్వామి అన్నారు. ఆంధ్ర నాటకరంగాన్ని హెచ్చుగా అభివృద్ధి పరచినవారు ఇతర వృత్తులలో వున్న ఔత్సాహికులేనని, ఇతర ఉద్యోగాలలో వున్న మహిళలు గూడా నాటకరంగానికి రావాలని ఆయన కోరారు.

ముఖ్య అతిథి అయిన రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి శ్రీ వి. కె. దివాన్ ప్రసంగిస్తూ, తనకు తెలుగు రాకపోయినా, సంస్కృత పదభూయిష్ట తెలుగు రచనను కొంతకు కొంత గ్రహించగలుగుతున్నానన్నారు. శ్రీ రాఘవరావు ప్రసంగిస్తూ నేటికి నటులైనవారే న్యాయస్థానంలోను న్యాయవాదులుగా నటించగలరని తను భావిస్తున్నానని అన్నారు.

ప్రారంభంలో కళాభారతి కార్యదర్శి శ్రీ విజయసారథి నిర్దేశిక పలికారు. శ్రీ కోరా రాఘవరావు కృతజ్ఞత తెలుపుతూ, తాను 1948లో నటన మానివేశానని, 22 సంవత్సరాల తర్వాత ధర్మసంస్థల సహాయంకోసం నటనను చేపట్టానని అన్నారు. శ్రీవంశవదాదమన్నానించారు.

కృష్ణతులాభార ప్రదర్శనం అనంతరం స్థానం బృందం నటనను తలపించింది. సత్యభామగా నటించిన శ్రీమతి షహీదా రసూల్ మిరకాలగలదా, సలలిత మధురనినాదంపంటి పాటలను గొప్పగా ఆలపించింది. కృష్ణుడుగా శ్రీ రాఘవరావు పాత్ర నటులను తలపించారు. నారదుడుగా కె. నాగభూషణం (రైల్వే ఉద్యోగి) నింగా కనిపించారు. రామనాథశర్మను స్మరింప చేశారు. బలేమంచి చౌకబేరములో- ఆయన చురుకుతనం,నటన ప్రశంసనీయం వసంతుని పాత్రను శ్రీ విమ్మగంటి నాగేశ్వరరావు, (మునిసిపల్ కార్పొరేషన్ ఉద్యోగి) హాస్యాన్ని సత్యంగా పోషించారు. సత్యభామ సఖురాలుపాత్రను శ్రీమతి పిఱయదారతి, దుర్మతి పాత్రను శ్రీమతి పార్వతి (టీచరు) నిర్వహించారు.

సుల్తాన్‌బజార్‌లో రేపు జనతా పార్టీ బహిరంగ సభ

హైదరాబాద్, జనవరి 29

జనతా పార్టీ నాయకులు శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ జగన్నాథరావు ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీన ఆదివారం సాయంత్రం 4 గంటలకు కాచిగూడా రైల్వేస్టేషన్‌లో పనగా సన్మానిస్తారు జనతాపార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించేందుకై కాకు వెంకటాద్రి ఎం.ఎల్.ఎ.లోక్‌సభ్యుడిగా పనిచేస్తున్నారు. సమావేశానికి హాజరయేందుకై వస్తున్న శ్రీ శెట్టి విశ్వనాథరావుకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో పనగా సన్మానిస్తారు.

31న మధ్యాహ్నం మూడు గంటలకు సరోజినీదేవి హాలులో పార్టీ కార్యకర్తల సమావేశం జరుగుతుంది. సమావేశం అనంతరం సరోజినీదేవి హాలు నుండి సుల్తాన్‌బజార్ క్లాక్‌టవర్ చౌరస్తా వరకూ కాచిగూడాలోని సాహెబ్‌కార్ పి ప్రధాన ఊరేగింపు జరుగుతుంది.

సుల్తాన్‌బజార్ క్లాక్‌టవర్‌వద్ద బహిరంగ సభలో జనతా పార్టీ నాయకులు ప్రసంగిస్తారు

దేవానందరావుకు పితృ వియోగం

హైదరాబాద్, జనవరి 29

విజయవాడ డి. డి. బిషప్ రైట్ రెవరెండ్ డా॥ సి. హెచ్. డి. పుష్పనాథం, స్వల్ప అస్వస్థత తరువాత విజయవాడలో నిన్న సాయంత్రం మృతి చెందారు. ఆయన వయస్సు 67 సంవత్సరాలు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు. రాష్ట్ర టూరిజం, కాలమంత్రి డా॥ దేవానందరావు ఆయన ప్రథమ పుత్రుడు.

మిర్యాలగూడలో మార్క్సిస్టు అభ్యర్థికి జనతాపార్టీ మద్దతు

(ఆంధ్రభూమి విలేకరి)

మిర్యాలగూడ, జనవరి 29

మిర్యాలగూడ నియోజక వర్గంలో, మార్క్సిస్టుపార్టీ అభ్యర్థిని జనతా పార్టీబల పరుస్తుందని జనతా పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

తెలుగుసాహిత్యాన్ని ఇతరభాషలలోకి అనువదించాలని రంగారెడ్డిసూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 29

పదకొండవ తెలుగు సాహిత్యాన్ని ఇతర భాషలలోకి అనువదించడం ద్వారా తెలుగు సాహిత్య వైశిష్ట్యాన్ని ఇతరులకు పరిచయం చేయాలని, తెలుగు ప్రజల అభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడేలా అకాడమీని నిర్వాహకులు తీర్చిదిద్దాలని రాష్ట్ర ఆర్థిక, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నేడు సలహా ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ 21వ వార్షిక సభలో ఆర్థిక మంత్రి రచయితలకు బహుమతులను అందచేసి సన్మానించారు. అకాడమీ ప్రచురించిన 15 గ్రంథాలను ఆవిష్కరించారు.

మంత్రి శ్రీ పి. రంగారెడ్డి తమ ప్రసంగంలో అకాడమీ తెలుగుసాహిత్యాభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రశంసించారు. పాతగా పూర్వ కావ్యాలను ప్రచురించి ప్రజలకు అందచేయడం, పిడకోల ప్రచురణ, రచయితల గ్రంథాల ప్రచురణకు ప్రోత్సహించుతుండటం బాగానేఉన్నదని పూర్వ సాహిత్యానికివలె ఆధునిక సాహిత్యానికి కూడా ప్రోత్సాహాన్ని ఇవ్వాలని ఆయన అన్నారు. ఏ ఇతర భారతీయసాహిత్యాలకుతెలుగుకంటేపోడనిదెంగానీమలయాళం భాషలలో, ఉత్తమ గ్రంథాల అనువాదాలు ఇతర భాషలలోకి వచ్చినంతగా తెలుగుకి రాలేదని తెలుగురచనలను ఇంగ్లీషులోకి ఇతర భాషలలోకి అనువదించి పరిచయం చేయవలసిన అవసరం అధికంగా ఉన్నదని ఆర్థిక మంత్రి చెప్పారు.

కవులు నిరంకుశులనే నానుడి ఉన్నదని, పూర్వకాలంలో రాజులు నిరంకుశులే కనుక వారికన్నా కవులు నిరంకుశులే చర్చించడం ప్రధానం కాదని కవులు నిరంకుశులంటే వారు ఇతరులకు తలఒగ్గనట్టుగా వ్యవహరించేవారని అర్థమని అప్పటికీ ఇప్పటికీ కాలం మారిందని, ఇది ప్రజాస్వామ్యయుగమని కవులు తమకు తోచినట్టు వ్రాసేకాలం కాదని, ఆర్థిక మంత్రి అన్నారు. సమసమాజం, సంఘశ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని రచనలు చేయాలని కవులకు రచయితలకు సాంఘిక స్పృహ అవసరమని కవులు రచయితలు సేవావిధానానికి చెందినవారని శ్రీ రంగారెడ్డి అన్నారు.

నేడు వ్యక్తిగతం విస్తృతమైందని, వివిధ రంగాలలో మేధావులున్నారని, అన్ని రంగాలకు సంబంధించిన విజ్ఞానాన్ని ప్రజలకు అందించడానికి మేధావులైన రచయితల అవసరం కలదని ఆయన సూచించారు. కాలానుగుణమైన ప్రయోజన కరమైన రచనలుచేస్తే సాహిత్య ప్రయోజనం సిద్ధిస్తుందని ఆర్థిక మంత్రి వివరించారు.

తొలుత అకాడమీకార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు స్వాగతం చెప్పారు.

అకాడమీ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి తమ ప్రసంగంలో అకాడమీ పూర్వసాహిత్యానికి ఆధునిక సాహిత్యానికి అకాడెమీ సేతువు లాంటిదని పూర్వాన్ని విస్మరించనట్లే వర్తమాన రచయితలను అకాడమీ ప్రోత్సహిస్తున్నదని వివరించారు. కేంద్ర అకాడమీ భారతీయ భాషలలోని ఉత్తమ గ్రంథాలను ఇతర భాషలలోకి అనువదించుతున్నదని అందువల్ల రాష్ట్ర అకాడమీ ఈ పని చేయడంచేపని ఆయన తెలిపారు. వర్తమాన తెలుగు సాహిత్యాన్ని ఇతర భాషలవారికి పరిచయం చేసే పనిని కూడా రాష్ట్రసాహిత్య అకాడమీమన్యందు చేపట్టగలదని శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అన్నారు. అకాడమీ విశిష్ట సభ్యులుగా ఎంపిక చేసిన శ్రీయుతులు గడియారం రామకృష్ణశర్మ మోటూరి సత్యనారాయణలను డాక్టర్ గోపాలరెడ్డి సన్మానించారు. డాక్టర్ దివాకర్ల వేంకటావధాని విశిష్ట సభ్యుల పరిచయం చేశారు. డాక్టర్ కె. వి. ఆర్. నరసింహం, గడియారం వేంకట శేషశాస్త్రి, కలువకొలను సదానంద, డాక్టర్ కొర్రపాటి గంగాధరరావు ఎల్లప్రగడ సీతాకుమారి, ఎలూరిపాటిలక్ష్మి సరస్వతి, కుమారి జ్యోతులారాణి, సన్నిధానం సూర్యనారాయణశాస్త్రిగారలకు ఆర్థిక మంత్రి బహుమతులప్రదానంచేశారు.

డాక్టర్ బోయిజిమన్న కృతజ్ఞతలు తెలిపారు.

విశ్వనాథప్రసాద్ సింగ్ రేపు నగరానికి రాక

హైదరాబాద్, జనవరి 29

కేంద్ర ప్రభుత్వ వాణిజ్య శాఖామంత్రి శ్రీ విశ్వనాథప్రసాద్‌సింగ్ జనవరి 31 వ తేదీన విమానంలో ఢిల్లీ నుండి హైదరాబాద్ వస్తారు. ఆరోజు సాయంత్రం తిరిగి ఢిల్లీ వెళ్ళుతారు. ఆయన లేక్‌వ్యూ అతిథి గృహంలో బసచేస్తారు.

ఆకాశవాణి

సోమవారం 31-1-1977

హైదరాబాద్—ఎ

ఉదయం 6.16 భక్తిరంజని: అమ్మవారి కాండవం, పార్శ్వదేవ్యష్టకం 7.15 వైతన్య రథం 8.30, సినిమాపాట 8.15 మీ ప్రియులు గానం మధ్యాహ్నం 1.30 మీ పట్టాభిరామారావు: గేయాలు రాత్రి 8.00 మన్నీ సందాం 8.45 లయవిన్యాసం- మీ. రామారావు: మృదంగం 9.30 సంగీత సభ ఎమ్. బాలసుబ్రహ్మణ్యం: గానం

హైదరాబాద్—బి

ఉదయం 7.05. రాత్రి 9.00 అందాలనాట్టే: గానం రాత్రి 8.05 సంధ్యా ముక్తీ: ఠుమ్రి

యువవాణి

ఉదయం 7.10 హిందూస్థానీ సంగీతం రమాకాంత్ కట్టి: వేణువు, విజయ్ ఖిలర్ హార్మోనీకర్: తబ్లా సాయంత్రం 6.15 కర్ణాటక సంగీతం డి లక్ష్మీబాయి: గానం 7.05 మణిమంజరి

విజయవాడ

ఉదయం 6.10 భక్తిరంజని: శివస్తుతి, నాతియాకాలం 7.45 సద్భావనం 8.50, మధ్యాహ్నం 1.30 ఎ. శేషమణి: గానం సాయంత్రం 5.45 అరియక్కుడి రామానుజ అయ్యంగార్: గానం రాత్రి 8.00 బాలవిహార్ 8.30 వాద్యబృందం 9.15 మధువర్ 9.30 సంగీతసభ: ఎమ్. బాలసుబ్రహ్మణ్యం: గానం

మణిమాల

మధ్యాహ్నం 12.00 కు స్వరమాధురి: రంగస్థల సంగీతం

సంక్షిప్త వార్తలు

న్యూయార్క్: చమురు ధరల విధింపు చేర్పేదుగా ఉండకుండా ఒపేకలోగా ఉండడానికి ప్రతి చమురుఉత్పాదక దేశంలోనూ ప్రత్యేక చర్చలు జరుపగలమని సౌదీ అరేబియా మంత్రి షేఖ్ అహమద్ జకీయమనీ ప్రకటించారు.

లండన్: ఇతర దేశాలలో పరిణామాలు నెలకొల్పడానికి భారత బ్రిటన్ దేశాలమధ్య సన్నిహిత సహకారం కుదిరే అవకాశాలేర్పడ్డాయి. ఇటీవల, మనిషిన చర్చాగోష్ఠిలో ఈఅవకాశాలు వెల్లడైనాయని బ్రిటన్ విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ డి. సి. అలెక్సాండర్ అన్నారు.

మద్రాస్: ఒక సాయుధముష్టి బందు గురు పోలీసులను, సివిల్‌గార్డులను కాల్చి చేసారు. ఇటీవలి రాజకీయ హత్యల వల్ల ఏర్పడినపరిస్థితిని గురించి చర్చించడానికి మంత్రి వర్గం అత్యవసర సమావేశం జరిపింది.

కేప్‌టౌన్: రొడీషియా స్వాతంత్ర్యానికి సంబంధించిన వివాదంపై బయటినుండి జుద్ధే పరిష్కారాన్ని అంగీకరించవలసిందిగా తాను రొడీషియా ఒత్తిడితీసుకురానని దక్షిణాఫ్రికా ప్రధాని జాన్‌వోర్స్టర్ అన్నారు.

వాషింగ్టన్: అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం కోసం గట్టిగా కృషిచేయగలమని ప్రకటించిన కార్టర్ ప్రభుత్వం అణ్వస్త్రవ్యాప్తి నిరోధానికి అమెరికా ప్రభుత్వం తీసుకున్న చర్యలను నమ్మకంచినదానికి ఉత్తర్వు చేసింది.

గ్రేట్ ఏరియంటల్ సర్కస్ జనరల్ మేనేజర్ మృతి

హైదరాబాద్, జనవరి 29

ప్రస్తుతం ఇక్కడ ప్రదర్శన లిస్తున్న గ్రేట్ ఏరియంటల్ సర్కస్ జనరల్ మేనేజర్ శ్రీ యం.అనందన్ మొన్న హఠాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. ఆయన దీర్ఘకాలంగా ఈ సర్కస్‌లో సంబంధాలు కలిగి ఉన్నారు.

వాణిజ్యభూమి

గతవారంలో కిచిడీ బియ్యం ధర ఐదు రూపాయలదాకా పెరుగుదల

హైదరాబాద్, జనవరి 29

ప్రధాన బోకు మార్కెట్‌లలో నేడు వివిధ దినుసుల ధరలు క్రింది విధంగా ఉన్నాయని మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్ తెలియ చేస్తున్నారు.

వట్లు వరంగల్ రకం బొస్తు 95, సన్నాలు 103, మసూరి 103, అక్కులప్పు 88, హంస 90, నిజామాబాద్‌లో అక్కులప్పు 91-60 ముచ్చులు, 97-25 జనంగి 91-80, హైదరాబాద్‌లో బియ్యం (క్వింటాల్) కిచిడీ పాతవి మొదటిరకం 252, కొత్తవి 192, రెండవ రకం పాతవి 246, కొత్తవి 186, మసూరి పాతవి 250 కొత్తవి 187, రెండవ రకం పాతవి 245, కొత్తవి 182, అక్కులప్పు పాతవి 168, కొత్తవి 151. జొన్నలు తెల్లవి 152, సన్నవి 110, మొక్క జొన్న 100, వరంగల్‌లో పచ్చ జొన్న 92, మొక్క జొన్న 96, నల్లజొన్న 103. నిజామాబాద్‌లో జొన్నలు 145, మొక్క జొన్న 97, హైదరాబాద్‌లో గోధుమలు బస్తీ, 215, దర్వాజ 185, కందులు 250, మినుము 225, పెసలు 198 శనగలు 155, ఉలవలు 112.

నగరంలో నేడు

సాయంత్రం 5.00 గంటలకు సుల్తాన్ బజార్ నాంపల్లిలో మందిరంలో జూబ్లీహాల్ 29వ వర్ధంతి సందర్భంగా ప్రార్థనా సమావేశం జరుగుతుంది. రెవెన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి అధ్యక్షత వహిస్తారు.

మధ్యాహ్నం మూడు గంటలకు నిజాంపేట్ మార్కెట్ వీధిలోని సాయి సమాజము ఆవరణలో మహాజీ నిర్మలాదేవి సమాధి యోగ శతమ్ సమావేశం జరుగుతుంది.

ఉదయం 10 గంటలకు రవీంద్రభారతిలో రజనీ ఆర్ట్స్ థియేటర్ ఆధ్వర్యంలో జరుగుతుంది. భారత్ డైనమిక్ రిసోర్సెస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జి.పి. ఆంథోనీ అధ్యక్షత వహిస్తారు.

క్రీడాభూమి

చంద్రశేఖర్ ప్రసన్నుల బౌలింగ్‌లో జీలుగుమలై కూలిన ఇంగ్లాండ్‌వికెట్లు

సెంచూరియన్, జనవరి 29 (సమాచార్)

చంద్రశేఖర్ ప్రసన్నుల బౌలింగ్ ప్రావీణ్యంవల్ల ఇంగ్లాండ్ జట్టు నేడు నాలుగవ టెస్ట్ అయ్యి రెండవ రోజున తొలి ఇన్నింగ్సులో 168 పరుగులకే ఆరువికెట్లు కోల్పోయినది చంద్రశేఖర్ 47 పరుగులకు మూడు. ప్రసన్న 34 పరుగులకు రెండు వికెట్లు పడగొట్టారు. కెప్టెన్ బేడీ ఒక వికెట్ (అలన్ నాట్)తీసుకున్నారు.

అంతకుముందు భారతజట్టు తొలిఇన్నింగ్సులో 239 పరుగులకు అంతా అవుటయ్యారు.

నిన్న ఆరువికెట్లకు205పరుగులస్థితిలో ఉన్న భారత జట్టు నేడు ఆటప్రారంభమైన 18 నిమిషాలకు 239 పరుగులుచేసి ఆలౌట్ అయినది. ఇదే ప్రస్తుత టెస్ట్ సిరీస్‌లో భారతజట్టు సాధించిన పనమైన స్కోరు.

నేడు ఆట ముగిసే సమయానికి అమిస్ 76 పరుగులతో బ్యాటింగ్‌లో ఉన్నారు. ఇందులో పది బౌండరీలు ఉన్నాయి. ఓర్త్ ఎట్టి పరుగులు చేయకుండా బ్యాటింగ్‌లో ఉన్నాడు. అమిస్, ఆలన్ నాట్ ఆరవ వికెట్‌పార్టనర్‌షిప్‌లో 70 పరుగులు చేయకపోతే ఇంగ్లాండ్ మరింత క్లిష్ట స్థితిలో ఉండేది.

ఈ టెస్ట్ పోటీలో అందరికన్నా యువకుడు మహారాష్ట్రకు చెందిన దిలీప్ సర్దేసాయ్ (10), రాందాల్ (16), గ్రిగ్ (2)లు వికెట్లు అద్భుతంగా సంపాదించి తన సామర్థ్యాన్ని చాటారు.

స్కోరు:- అమిస్ నాటవుట్ 76, బ్రియర్లీ సి. విశ్వనాథ్, బి. చంద్రశేఖర్ 4, ఫ్లెచర్ సి. యశ్పాల్ బి. ప్రసన్న 10, రాందాల్ సి. బేడీ బి. ప్రసన్న 10, టోల్చార్డ్ బ

ఆంధ్రభూమి వినోదవార్షికసంచిక

ఆదివారం, 30-1-1977

జీవన ప్రవాహం

గడచిపోయిన దినాలు వాడిపోయిన పువ్వుల్లాటివి. చేయి దాటిపోయిన గతాన్ని తలచుకోవటమంటే రాబోయే భవిష్యత్తుమీద గిట్టి పునాదులు వేసుకొంటే మంచిది. పిచ్చి ప్రాచుపాపు ఇంటిది. వగబట్టి మరీ కాచేస్తుంది.

నీకు జరిగిన అన్యాయం చిన్నది కాదు. కాని దానికోసము బాధపడుతూ పీటీవిరహంతాన్వ్యర్థం చేస్తావా? అవకాశాలు రాకపోతే ఖర్మ అనుకోవచ్చు. వచ్చినఅవకాశాలను జారవిడిస్తే అవివేకమవుతుంది.

మధు సంస్కారవంతుడు, విషయాన్ని అర్థంచేసుకోగల వివేకవంతుడు.

నీసంగతి అంతా తెలిసికూడా నిన్ను వివాహము చేసుకొనడానికి ముందుకు వస్తున్నాడు. నీ కన్నతండ్రిగా నా ఆవేదనను మన్నించి అర్థంచేసుకో.

జరిగిపోయినది మరచిపోయి నీ భవిష్యత్తును పూలబాటగా మార్చుకో. నేను ఇంతకంటే ఎక్కువ చెప్పలేను.

ఆఁ! నీవు ఆలోచించుకొని ఈ పాయంత్రాని కల్లా చెప్పు అంటూ చైతన్యతు మాట్లాడటానికి అవకాశం ఇవ్వకుండా రామనాథంగారు బయటకి నడిచారు.

చైతన్య నిరుత్సాహముగా పోఫాలో వాలిపోయింది.ఆమె మనసు గతంవైపు పరుగులు తీసింది.

* * *

హల్లో! శారదా! నవరంగ్‌లో మంచి పిక్చర్ వచ్చింది. మధ్యాహ్నము కాలేజీ ఎగ్గొట్టిపిక్చర్‌కు వెళదాము.రెడీగావుండు అంది చైతన్య. కాలేజీలో అడుగుపెట్టి [illegible] నేను స్నేహితురాలితో.

ఎగ్జామ్స్ దగ్గరలో పెట్టుకొని పిక్చర్‌కి వెళతుందట పిక్చర్‌కి.నేనురాలేనమ్మా? చదువుకోవాలి అంది శారద.

ఏం పరవాలేదు లేవోయ్. ఒక్క మూడు గంటల్లో సిచదువుకేమీ అటంకము రాదు. అంతగాకపోతే నీ బుక్స్ సినిమాహాలుకి తీసుకరా. వీలుబాటికి నవుడల్లా చదువుదువు గాని. యూనివర్సిటీపస్టు కొట్టేట్టున్నావు నీ లక్షణాలు చూస్తుంటే.అంది చైతన్య పిలానమగా చేతిలో బుక్స్ పూపుతు.

నేను సినిమాకి వస్తాలేగాని అలాంటి శాపాలు మాత్రం పెట్టకు అంది శారద నరదాగా.

క్లాసురూమ్‌లోకి లెక్చరర్ రావటము చూసి ఇద్దరు నవ్వుతూ కాలేజీ బయటి ఆవరణలోకి నడిచారు.

సినిమాహాల్లో చైతన్య ప్రక్కన శారద కూర్చునివుంది. చైతన్యముందు సీట్లో పొడుగ్గా లావుగా ఉన్న యువకుడినిచూసి "ఈ భేతాళుడు ఎక్కడ నుండి వచ్చాడే తల్లి! నాకు అసలు కర్టనే కనబడటంలేదు", అంది చైతన్య శారదతో. నేను చెప్పనా అంది శారద.

చెప్పవేతల్లి! తప్పి నీకడుపున పుడతాను అంది చైతన్య.

అలాంటి పనిమాత్రం చెయ్యకు. నాకు ఆడపిల్లలంటే అసహ్యం అంటూ ముందుకు వంగి "ఏయ్! మిస్టర్! మేము పిక్చర్ చూడటానికి వచ్చాం. మీవెనకాల కూర్చున్న మాకు మీ పర్సనాలిటీ తప్ప పిక్చర్ అసలు కనబడటము లేదు కాబట్టి దయచేసి మీరు సీట్ చేంజ్ చేస్తే సంతోషిస్తాం అంది శారద గదుసుగా.

అతను శారదవైపు కొరకొరచూసూ ప్రక్కనున్న వ్యక్తి నుద్దేశించి రా!రా! శరత్ మరొకసీట్లోకి వెళదాము అంటూ విసురుగా లేచిపోయాడు.

అతని వెనకనున్న శరత్ శారదవైపు నవ్వుతూ ప్రక్కనే ఉన్న చైతన్యమ చూచి తన కళ్లను త్రిప్పుకోలేకపోయాడు. ఇంకా అలాగే చూస్తుంటే సభ్యత కాదనుకొని అబ్బ! ఎంత అందంగాఉంది అనుకొన్నాడు మనసులో.

చైతన్య అరనిచూపులతో ఒక్క క్షణం చూపుకలిపి ఎంత చిలిపిగా నవ్వాడు అనుకొంది.

* * *

సోఫాలో వెనక్కి వాలిన చైతన్యకు శరత్‌తో మొదటిపరిచయము జ్ఞాపకము వచ్చి కళ్ళుమెరుస్తున్నాయి. క్లైయిన్‌లో అనాటి శరత్ సంభాషణ ఒక్కసారి చైతన్యమనస్తత్వంలో మెదిలింది.చైతన్య క్లాసుక్లాసు కంపార్టుమెంట్‌లో కూర్చొని కిటికీలోనుండి చూస్తూ ఆలోచిస్తూంది. రైలు చైతన్యలోని ఆలోచనా స్రవంతి వేగాన్ని అందుకోటానికి చెట్లు గుట్టలను అధిగమించినట్లుగులుతిస్తూ ఆలోచనా ప్రవంతిఅందుకోలేక్తి లేక జీవనముతో గుప్పుగుప్పున పాగ వదులుతూంది.

అత్తయ్య తనిపోయినతని టెలిగ్రాం ఇస్తే తాను ఒక్కతే మద్రాసు వెళ్ళుతుంది.

పీరియస్‌గా ఉందని టెలిగ్రాం ఇవ్వగానే నాన్నగారు వెళ్ళారు.

తాను అప్పుడు పరీక్షలని ఇంట్లోనే ఉంది.

మద్రాసు మహావట్టణములో స్టేషన్‌కి ఎవ్వరూరాకపోతే తానుఒక్కతే ఇంటికి వెళ్ళగలదా!

ఇలా ఆలోచనలతో మునిగితేలుతున్న చైతన్య కాలిమీద "దభీ"

కె. సీత

మంటూ పైనుండి సూట్ కేసు పడేసరికి 'అమ్మా!' అంటూ కాలిని పైకి తీసుకొంది.

అరెరె! దెబ్బతగిలినట్లుందే! అంటూ ముందుసీట్లోని అతను పరికగా చైతన్య కాలిని చూచి "అయ్యో! రక్తముకూడా వస్తూందేం అంటూ, తన బ్యాగ్‌లోనుండి అయోడిన్ తీసి చైతన్య కాలికిరాస్తూ. మిమ్మల్ని ఎక్కడో చూసినట్లుంది మేడమ్" అన్నాడు.

అవును ఎక్కడోచూసిన ముఖములా ఉంది. జ్ఞాపకము రావటములేదే ఏమిటబ్బా అనుకుంది తానుతూడ.

ఆఁ! అన్నట్లు ఆరోజు పిక్చర్‌హాల్లో కదా మిమ్మల్ని చూసింది. మీఫ్రెండ్ మావాడిని హడలకొట్టేసింది. బహుశా ఇప్పటికి నేను జ్ఞాపకము వచ్చియుంటాను అన్నాడు శరత్.

ఓహో!ఆ భేతాళుడి ఫ్రెండా ఈ మహానుభావుడు అనుకుంది చైతన్య.

ఆ రోజు పంక్చుటల్ జ్ఞాపకమొచ్చి నవ్వుతుంది చైతన్య.

ఆనవ్వుమాపి పిరవళుడై పోయాడు శరత్. ఆనవ్వు కాళ్ళతముగా తనదయితే ఆమె అందము ఎప్పటికి తనదయితే ఓహో! ఎంత అదృష్టము. ఆఅదృష్ట శిఖరాలు తాను అందుకోగలడా! కేవలం ఒక్క పరిచయముతో తాను ఆశలు పెంచుకోవటము ఆరోగ్యకరము కాదేమో.....

"మీ మిత్రుడు బాగున్నాడా". అన్న చైతన్య పలకరింపులతో ఈ లోకములోకి వచ్చి.

"అబ్బ! మీకు మాటలుకూడా వచ్చా" అన్నాడు శరత్ కొంటెగా.

ఇంకానయం. మీరు మనిషేగా! అని అడగలేదు. అంది చైతన్య.

ఆ మాటలు అడగనులెండి. ఎందుకంటారేమో, మనిషిలోని అవయవాలు కోసి, కోసి, వాటి రూపాలు చూశాను. అవి అన్నీ మీలో మూర్తీభవించి వున్నాయి. కాబట్టి ఆమాట అడగనుగాక అడగను.

అన్నట్లు నన్ను పరిచయము చేసుకొనలేదు కదా! నాపేరు శరత్‌చంద్ర ఎం.బి.బి.యస్ హైదరాబాద్‌లోనే ఉద్యోగం చేస్తున్నాను. మరి మీ పరిచయ భాగ్యంకలగజేస్తారా అన్నాడునవ్వుతూ.

టి.యస్. తప్పకుండా నాపేరు చైతన్య బి.ఎ. రెండవ సంవత్సరం చదువుచున్నాను గర్లీ కాలేజీలో, ఇకపోతే మా నాన్నగారిపేరు పురుషోత్తమరావుగారు. రిటైర్డ్ జడ్జి అంది చైతన్య.

ఓహో! మీరు పురుషోత్తమరావుగారి అమ్మాయా. మరిచెప్పరేమండి. ఆయన మాకుటుంబానికి బాలా పన్నిహితులు.

మానాన్నగారు ఆయన చిన్నతనంలో కలసి చదువుకొన్నారట.

మైగా ఏవో దూరపు చుట్టరికం కూడా వుందని మా అమ్మగారు అంటుండేవారు.

ఇంతకి మీరు ఎక్కడికెళుతున్నారు అన్నాడు శరత్ సీట్లోనుంచి ముందుకు వంగుతూ.

నేను మద్రాసు వెళుతున్నాను. మా అత్తయ్య ఆరోగ్యం బాగులేదటఅంటూ చైతన్య జరిగిన విషయాన్ని క్లుప్తంగా చెప్పింది.

"ఆపెద్దమహానగరములో స్టేషన్‌కి ఎవ్వరూ రాకపోతే ఇంటికి వెళ్లగలనా! అన్న అనుమానము. ఎలా వెళతానో, భయమేస్తుంది" అంది చైతన్య దిగులు ముఖము పెట్టి.

ఇంతకి మీరు ముందుగా ఉత్తరం

(మిగతా 4వ పేజీలో)

అర్ధరాత్రి సూర్యుడు

—జక్కని వెంకటరాజం

అర్ధరాత్రి సూర్యుడుదయించాడు
అఖిలలోకానికి వెలుగునందించాడు
అందరూ కళ్ళు తెరవండి!
మనకోసం
మన చీకటి బ్రతుకుల్ని వెలిగించడం కోసం
చీకటిలో సూర్యుడుదయించాడు
చేతనాచేతనాన్ని ప్రతిష్ఠించాడు
మనల్ని దోచుకుతింటున్న
దళారీ, దగుల్బాజీ వర్గాల
పనిపట్టడానికి. మన చీపు తట్టడానికి
అర్ధరాత్రి సూర్యుడుదయించాడు
అందరూ కళ్ళు తెరవండి!
పవిత్రమైన మన ఆశయాలకు
ప్రాణం పోయడానికి
కూడూ, గుడ్డా కరువైన నీకూ, నాకూ
తోడుగా నిలవడానికి
సమాజ రక్తాన్ని పీల్చుతున్న
తిమిర శక్తుల్ని
క్రమ శిక్షణ దోస్తున్న
దమన నీతి సుప్తుల్ని
తన ప్రచండ కిరణాలలో
దహనం చేయడానికి
అర్ధరాత్రి సూర్యుడుదయించాడు
అందరూ కళ్ళు తెరవండి!
మనపాలిటి ప్రాణదాతగా
మన జీవన శుభప్రదాతగా
సమసమాజ స్థాపనకు
సంకేతంగా
అర్ధరాత్రి సూర్యుడుదయించాడు
అందరూ కళ్ళు తెరవండి!

'సర్వేజనాస్సుఖినోభవంతు'

ప్రతిదినపు గంటలు కావస్తోంది. ఉద్యోగస్థులు [illegible] రిక్షాలలో వంతకాలు చేసినాతాభానికొడుతూ కూర్చున్నారు. అంతలో ఆఫీసరైన సన్యాసిరావు రావడంతో అందరూ నిశ్శబ్దంగా తమపనిలో లీనమై పోయారు. సన్యాసిరావు ఆఫీస్ గదిలోకి వెళ్ళి పేపర్ చదువుతూ కూర్చున్నారు. అంతలో నీరసం పాటపాడుతూ వస్తున్నట్టు గమనించాడు సన్యాసిరావు.

"వాతాపి గణపతిం భజేహం అంటే ఎలాగయ్యా నీరసం. పొద్దస్తమానం వాతాపి...వాతాపి అంటూ కూర్చుంటే తిన్నది కాస్తా అరిగి పోతుందేకాని" అంటూ మాట్లాడుతున్న సన్యాసిరావును చూడగానే సినిమా రీల్ కట్టయినట్లు నీరసం మధ్యనే ఆపేసారు.

"అయ్యా సన్యాసిరావుగారు మీకు ఆఫీసర్‌గా ప్రమోషన్ రావడం, అది మనపట్నంలోనే రావడం వల్ల ఏపీరీ వెళ్ళినా, ఏనోట విన్నా రామభజన మరచి మీభజనే చేస్తున్నారనుకో. మనుషుల్లో దేవుడవయ్యా! దేవుడవు. హరిజనవాడకు రోడ్డు వేయించావని, ముఖ్యమంత్రి గారితో చెప్పి హాస్పిటల్ కట్టిస్తున్నావని. కూడు లేనివాళ్ళకు, గూడు లేనివాళ్ళకు సన్యాసి మఠం కట్టించినప్పటి నుండి జనంలో మీపేరు, పత్రికల్లో మీవర్ణనలు చూస్తున్నప్పుడు తన్యయత్వంలో నేనెక్కడ ఉంటానో మర్చిపోతాను.

"అయ్యా నీరసం భజ్రాజు పొగడ్తలు కట్టిపెట్టి వచ్చిన పనేందో చెప్పు. నాకొరకు బయట జనం ఉండొచ్చు."

"సన్యాసిరావు గారు మీ కొరకు రెండు వారాల నుండిరోజూ వచ్చి పోతున్నాను. నాబస్సు కిరాయలు ఎంతో అడుగుతారా! అయినా మీరెందుకడుగుతారు నేనే చెబుతాను. నా తెలివి మండా రోజు పోను కూడా చేసేవాన్ని. మీరున్నా లేరని చెబుతారని రోజూ వచ్చి పోయేవాన్ని."

నాళేశ్వరం శంకర్

నీరసం,పిసినేంటోచెప్పు. అలా వాగటానికి కాస్త అడ్డుపడ్డుండాలి. చిన్నతనం నుంచి నెత్తిలో పెట్టినవిద్యన్నట్టువాగటం నీకుఅలవాటుపోయిందినాకు ప్రమోషన్ వచ్చినప్పటినుంచి ప్లీజ్ అనేమాట ఉపయోగించ లేదు కాని ప్లీజ్ వచ్చిన పనేమిటో చెప్పనాకు చాలా పనులున్నాయి.

"సన్యాసిరావు గారు మావాడు నిఖిల్ లేడు మీరు చాలాసార్లు చూసి ఉండచ్చు. మీ నాన్నగారి బంధువు యం.యల్.ఎ.గా నిలబడి నప్పుడు మావాడు తిండి, నిద్దురా రెండు మానేసి ఎంత తిరిగాడనుకున్నారు.

"నీరసం నేను తిరగ లేదంటానా. నిఖిల్ లేకపోతే మానాన్న బంధువు ఓటమి కాదు గదా యీ నిఖిలంలో నాకు యీ స్థానం ఉండేదే కాదు". అసలు నిఖిల్‌కు ఏమయింది?

"వాడు బి.ఎ పాసయి బదుసంవత్సరాలయింది.వాడికి ఉద్యోగం చూసి పెట్టమంటే ఉద్యోగాలు వెళ్ళినప్పుడు డిగ్రీ సరిపోదని. డిగ్రీ సరిపోయినప్పుడు ఉద్యోగాలు లేవని చెబుతారు. వాడికి ఉద్యోగం లేకపోతే బ్రతికే వాడిలాలేడు సన్యాసిరావు గారు వాడికి సరిపడే ఉద్యోగం చూయిస్తే ఏడుకొండల వాడి పుట్టు మార్చి మీ పుట్టుకు రోజూ దండం పెట్టుకుంటాము. ఈమేలుచేస్తే వచ్చేజన్మలో మీకు ఋణపడి ఉంటాం"

"నీరసం నేనొక మాట చెబుతాను వింటావా.నాల్గు లైలు మీవి కావనుకుంటే ఉద్యోగం ఏ వాడి గడసమందు వాలుతుంది. నాల్గు లైలు యీ వారంలో సర్దుకురా. పైవారంలో ఉద్యోగం ఎలారాదో నేను చూస్తాను" అంటుండగానే "సార్ మీకొరకు ఎవరో వచ్చారు. వారికి చాలా పనులున్నాయట. ఒక్క నిమిషం మాట్లాడి వెళ్లిపోతారట రమ్మంటారా" అంటూ అటెండర్ అటంకం మాటలో నీరసం, సన్యాసిరావుల సంభాషణలకు అటంకం కలిగింది.

నమస్కారం అంటూరెండు చేతులు ఆకాశం పైకెత్తుతు సర్వాంతర్యామి రావడంతో నీరసం గుండె పడిపోయినట్లయింది. వెళ్లిపస్తాను సన్యాసిరావు గారు మావాన్ని మర్చిపోకు అంటూ

(మిగతా 4వ పేజీలో)

అలీయావర్‌జంగ్

[అలీయావర్‌జంగ్ ప్రముఖ దేశభక్తుడు, పరిపాలనాదక్షుడు, విద్యాసేత్త. భారత ప్రభుత్వం ఆయనకు మొన్నటి రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా పద్మవిభూషణ అవార్డును ప్రకటించినది. -సం.]

విద్యా, పరిపాలనా రంగాలలోనే గాక దేశభక్తికి వాసికెక్కిన కుటుంబం అలియావర్‌జంగ్‌ది. ఆయన తాత ఇమాదుల్ ముల్క్ పేరుమోసిన కవి. రాజకీయవేత్త. కలకత్తా విశ్వవిద్యాలయంలో పట్టభద్రుడై పత్రికారంగంలో ప్రవేశించాడు. ఆయన వ్రాసే సంపాదకీయాలు ప్రభుత్వానికి సర్దుకపోవడంలో ఆ పత్రిక నుండి తప్పుకోవలసి వచ్చింది. కొంతకాలం లక్నోలోని కానింగ్ కళాశాలలో అధ్యాపక పదవి చేపట్టి అరబ్బీ భాషను బోధించేవాడాయన. తరువాత ఆయన కీర్తిపరంపరలు భారతదేశంలోను విదేశాలలోను వ్యాపించాయి. కొంతకాలానికి హైదరాబాద్ వచ్చాడు. ఇక్కడ అనేక ఉన్నతోద్యోగాలు చేసాడు. నిజాం మహబూబు అలీఖాన్, నిజాం ఉస్మాన్ అలీఖాన్ బహాదుర్‌లు ఆయన స్వతంత్రాభిప్రాయాలను గౌరవించి అనేక బిరుదు లిచ్చి సత్కరించారు. నవాబు ఖుర్షీద్ జంగ్, ఇమాదుద్దౌలా, ఇమాదుల్ ముల్క్ బిరుదులు వచ్చినవే. ఆ కాలంలో పెక్షరీ అప్ స్టేటుగా ఉన్న లార్డ్ మోర్లే వద్ద సంహాదాయులుగా నియమితులైన రౌలి భారతీయులో అయన ఒకడు. అలియావర్‌జంగ్ తండ్రి ఖదీర్‌జంగ్. వైద్యశాఖలో ఉపరైరెక్టరుగా పని చేసాడు తల్లి శ్రీమతి ఖదీజాబేగం. రౌలి ముస్లిం పెద్దభద్రురాలు. అయన సోదరి లంధ్రప్రదేశ్ మాజీ మంత్రి శ్రీమతి మాసూమాబేగం. భారతదేశ మంతటిలో మంత్రిత్వ గౌరవం పొందిన తొలి ముస్లిం మహిళ. ఆమె భర్త డా॥ హుసేన్ అలీఖాన్. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆంగ్లభాషకు ఆచార్య పీఠం వహించాడు. ఇంగ్లీషుభాషలో గొప్పపండితుడు. ఆర్థర్ బూథియాన్ రచించిన ఒకగ్రంథంలోని భాషాదోషాలను ఎత్తిచూపగా నాటి రాష్ట్రమంత్రి సర్ రిచర్డ్ బ్రాంచ్ ఆన్యభాషలోగల ఆయన పాండిత్యానికి ఆశ్చర్యపడిపోయాడు. బూర్గుల రామకృష్ణారావు డా॥ హుసేన్ అలీఖాన్‌ని తన సొదువుగా భావించేవాడు. పెదతండ్రి జైన్‌యార్ జంగ్ పి.డబ్ల్యు.డి. మంత్రి. హైదరాబాద్ ప్రభుత్వ ఏజెంటు జనరల్‌గా ఢిల్లీలో పనిచేస్తున్న కాలంలో ప్రధాని నెహ్రూ అభిమానానికి పాత్రుడై పోలీసువర్య తరువాత సైనికపరిపాలనలోను, వెల్లోడీ మంత్రివర్గంలోను మంత్రిగా పనిచేసాడు. జైన్‌యార్ జంగ్ కొడుకు సాదత్ అలీఖాన్ పార్లమెంటు సభ్యుడై, విదేశాంగశాఖలో ప్రధాని నెహ్రూకు పార్లమెంటరీ కార్యదర్శిగా పనిచేసి ఇరాక్‌లో భారత రాయబారివదవి నిర్వహించాడు. అలీయావర్ జంగ్ వంశంలో అఖిల్‌జంగ్ పి.డబ్ల్యు.డి. మంత్రిగాను, షహ్రయార్ జంగ్ విద్యామంత్రిగాను పనిచేసారు. గుజరాత్ గవర్నరుగా పనిచేసిన పద్మవిభూషణ్ నవాబు మెహదీ నవాజ్ జంగ్ ఆయన దగ్గరి బంధువే. ఈ విధంగా అలీయావర్‌జంగ్ కుటుంబం వారు రాష్ట్రానికి, దేశానికి ఎంతో సేవ చేసారు.

అలీయావర్‌జంగ్1905ఫిబ్రవరి 16న హైదరాబాద్‌లో జన్మించాడు.నిజాం కళాశాలలో చదువు ముగించుకొని,అక్సఫర్డు లోనిక్వీన్సుకాలేజినుండిపట్టభద్రుడయ్యాడు హైదరాబాద్‌కు రాగానే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చరిత్రశాఖలో ప్రొఫెసరుగా చేరాడు. తరువాత ప్రచారశాఖలో డైరెక్టరు పదవి చేపట్టాడు. ప్రచార, హోం, జుడిషియల్ శాఖల మంత్రిగా పనిచేసాడు, నిజాం నవాబు స్వాతంత్ర్యపు వెర్రికేకలు వేస్తున్నకాలంలో ఆయనతో అభిప్రాయ భేదంఏర్పడి కొలువుచాలించుకొన్నాడు. పోలీసుచర్య జరుగుతున్న రోజుల్లోని ఒక అద్భుత సంఘటనను అలీయావర్ జంగ్ బయటపెట్టాడు. ఆయన రిజైన్ విప్రాంతి జీవితం గడుపుతుండగా అకస్మాత్తుగా ఒకరోజు షా మంజిల్‌కు పిలుపు వచ్చిందట. ప్రధాని లాయకలీ చుట్టూ హైదరాబాద్ ప్రభుత్వ సైనికాధికారులున్నారు. జనరల్ ఎల్‌ద్రూసు కూడా అక్కడే ఉన్నాడు. వీరంతా హైదరాబాద్ రాష్ట్రపటాన్ని పరిశీలిస్తున్నారట. చలువజోడు ధరించి చేతిలో కర్రపట్టుకొని ఉన్న లాయకలీ జనరల్ రోమెల్ వ్యంగ్య చిత్రంలా కనిపించాడట. హైదరాబాద్‌కు ఎవరైనా మైళ్ళ దూరంలోగల వీరదు భారత సైన్యాల చేతుల్లోపడి తమ సైన్యం తిరోగమిస్తుంటే ఇక్కడ వీరు షా మంజిల్‌లో కూచుని యుద్ధతంత్రాలు చర్చిస్తుడటం అలీయావర్ జంగ్‌కు ఆశ్చర్యం కలిగించిందట.

స్వాతంత్ర్యానంతరం అలీయావర్ జంగ్ 1948 నుండి 1952 వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్‌గా పనిచేసారు. ఫ్యూడల్ వ్యవస్థనుండి ఆధునాతన పద్ధతిలో ఉస్మానియాను రూపుదిద్దటంలో ఆయనకు గొప్పపేరు వచ్చింది. హైదరాబాద్ రాష్ట్రంలోనేగాక

జి. వెంకటరామారావు

దేశానికే ప్రథమమైన సాయం కళాశాలను స్థాపించి ఉద్యోగస్థులకు ఉన్నత విద్యావకాశాలను ఆయన కల్పించాడు. పైఫాదాద్ వైన్స్ కళాశాల అప్పుడే ఏర్పడింది. ఉ. పి. మహిళాశాలకు రెసిడెన్సీ భవనాలు ఆయన కృషివల్ల లభించినవే. ఈ కాలంలో అలీయావర్ జంగ్ ప్రధాని నెహ్రూ అభిమానానికి పాత్రుడైనాడు. 1950,1952,1953,1954 1956లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాలలో భారత ప్రతినిధివర్గానికి సభ్యుడుగాను, 1956,1957లో ఉపనాయకుడుగాను పాల్గొన్నాడు. 1956లో ఐక్యరాజ్యసమితి యొక్క అగ్నేయాసియా ఆర్థికాభివృద్ధి సంఘానికి (SUNFED) అధ్యక్షుడైనాడు. ఐక్యరాజ్య సమితి సమావేశాలను శ్రద్ధలో పరిశీలించి పూర్తిగా అనగాహన చేసుకొన్న వారిలో ఆయన ఒకడనిఐక్యసమితిలోఅలీయావర్జంగ్‌కు పేరువచ్చింది.

దౌత్యరంగంలో అలీయావర్జంగ్‌వలె ప్రముఖస్థానాలనలంకరించిన మరొకవ్యక్తి దేశంలోనే అరుదంటే అతిశయోక్తి కాదు. బ్యూనోస్ ఐర్స్ (అర్జెంటైనా రాజధాని), కైరో, బిర్‌గ్రేడ్, పారిస్, వాషింగ్టన్‌లలో ఆయన ఎంతో సమర్థుడైన రాయబారిగా పేరుతెచ్చుకొన్నాడు. ఏలాస్ చివరిరోజుల్లో ఆయన అర్జెంటైనాలో భారత రాయబారిగా ఉన్నాడు. ఆరోజుల్లో ఈ అర్జెంటైనా నాయకుడు దర్శించిన ఒకేఒక విదేశ కార్యాలయం భారత దౌత్య కార్యాలయమే. ఆయన కైరోలో భారతరాయబారిగా ఉన్నప్పుడు జనరల్ నజీబ్‌పై తిరుగుబాటు సల్సి కర్నల్‌నాసర్ ఈజిప్టు అధ్యక్షుడైనాడు ఆ సమయంలో ఆయన నాసర్‌కు అత్యంత సన్నిహితుడై ప్రధాని నెహ్రూలో నాసర్‌కు స్నేహం కుదుర్చుటలో కీలక పాత్ర వహించాడు ఆయన కృషి బాండుంగ్ సమావేశంలో ఫలించింది. రాయబారిగా ఆయన ఏంపే పత్రాలుమధ్యవర్తుల ప్రమేయంలేకుండా నేరుగా ప్రధాని నెహ్రూకే అందుచుండేవి ఓల్‌గ్రేడ్‌లో రాయబారిగాఉన్న రోజుల్లో భారత యుగోస్లావియాల మధ్య అలీన విధాన ప్రాతిపదికపై స్నేహ సంబంధాలకు కృషి సల్పాడు జాన్సన్ మధ్యంపుకాలంలో ఆయన వాషింగ్టన్‌లో మనరాయబారిగా పనిచేసారు.

దౌత్యరంగంలో అలీయావర్జంగ్ చేసిన సేవ అంతా ఒకఎత్తు, అలీఘడ్ ముస్లిం విశ్వవిద్యాలయానికి వైస్‌చాన్సలరుగా చేసినసేవ ఒకఎత్తుగా పేర్కొనక తప్పదు. అప్పటి కేంద్ర విద్యామంత్రి ఎం.సి. ఛాగ్లా అలీఘడ్ ముస్లిం యూనివర్సిటీని మలోన్నాద శక్తుల నుండి దూరంగా ఉంచటానికి ఒక కొత్త నియమావళిని రూపొందించి, దాన్ని అమలుపరుచటానికి మనదేశ లౌకిక విధానాన్ని పల్లాపంగల ప్రముఖ విద్యావేత్తకోసం వెదుకుతున్నాడు. ఆయన దృష్టి అలీయావర్‌జంగ్‌పై పడటం సహజమే. ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి ఆహ్వానంపై ఆయన అలీఘడ్ ముస్లిం యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ పదవిని 1965లో చెబట్టి ఎంతో సాహసోపేతమైన పనికి పూనుకొన్నాడు. ఆయన సర్వులర్ విధానాలు మలోన్నాదులైన కొందరు విద్యార్థులకు నచ్చలేదు. ఒకరోజు దుండగులు వైస్‌చాన్సలర్ బంగళాలో ప్రవేశించి వైస్‌చాన్సలర్‌ని చావమోదారు. చనిపోయాడని భావించి వదిచిపెట్టిపోయారు. అలీయావర్‌జంగ్ ప్రాణంపడిచిపెట్టటానికై నానిద్దపైనాడు కాని అనుసమిస్తున్న లౌకిక సిద్ధాంతాలను పీడబడు. దాంతో విద్యా కేంద్రాలు మత సామరస్యానికి పుట్టినిల్లుగా భావించాలని ఆయన సిద్ధాంతం. 1968లో వైస్‌చాన్సలర్ పదవీపరిమాణ తరువాత అలీయావర్జంగ్‌ను వాషింగ్టన్‌లో మన రాయబారిగా నియమించారు. ఆరోగ్యకారణాల వలన 1971లో ఆపదవినుండి తప్పుకొన్నాడు. నాటి నుండి మరణించే నాటివరకు 7 సంవత్సరాలు మహారాష్ట్ర గవర్నరుపదవిలో బొంబాయిలో ఉన్నాడు ఎస్సెస్సెలాలలో ఎన్నేసి ఉన్నత

(మిగతా 5వ పేజీలో)

daCunha/CS/13 74

శ్రీమద్రామాయణ మధురస నిష్యందిని_15

హిరణ్య విద్య

ధనసమపార్జన వలననే లోకమున దారా పుత్రపౌత్రాదికములగు సంతానముల సంతోషింపజేసి, గృహస్థులై జనులు సుఖించుచున్నారు. ఈ ధన సంపాదనకు లౌకికమార్గము ఉద్యోగమో - వృత్తియో అవలంబించుట. "ఉద్యోగినం పురుషసింహము పైతిలక్ష్మీ"-"ఉద్యోగంపురుషలక్షణం" మున్నగు లోకోక్తులీయంశమునే విశదీకరించును. ఆకరములనుండి స్వర్ణము-మణి మాణిక్యములు సంగ్రహించుట ధనసంపాదన కవలంబింపబడు ఉపాయాంతరము.

ఇది ఈ కాలమున ప్రభుత్వ వరమగు వ్యాపారముగా పరిణమించుట వ్యక్తికిందు ప్రవేశార్హత లేదు. అలౌకిక మార్గము కృత్రిమసాధనముల సహాయమున-ఓషధ్యాదులవలన, మణి మంత్రౌషధులవలన, హిరణ్యము నుత్పాదింపగల్గుట. ఇది సులభ సాధ్యమగునో జనులందరీ మార్గము ననుసరింతురు. అట్లందరు నాశ్రయించినచో లోకవ్యాపారము, ఉద్యోగ వృత్తులు-నాశనమై దేశము నిర్వీర్యమగునుగాన ఈ మార్గము సులభసాధ్యమైనను, కొందరకు మాత్రమే పరిమితమై యుండవలయును. దానినే ఈ విద్యగోప్యాతిగోప్యముగా నుంచబడియున్నది.

శ్రీ విద్య-వాదవిద్య మున్నగు నామములతోనున్న ఈ హైమవతీ విద్యకును పేరుమోలే మూలములు, ఋగ్వేదము లోని దేవీ సూక్తములోను, శ్రీసూక్తములోను. కృష్ణ యజుర్వేదమునను ఈవిద్యారహస్యము నిక్షిప్తమైయున్నది హిరణ్య విద్య యనగా ఇంగిలీకము నుండి పాదరసమునుదీసి, కొన్ని మూలికలతో మర్దించి, శుద్ధిజేసి, మరికొన్ని మూలికల సాయమున, కొన్ని ప్రత్యేక

పయిడిపాటి వేంకటరంగారావు

ప్రక్రియలతో, లోహగ్రాస గ్రహణ శక్తి నేర్పరచి, ఇంకను కొన్ని మూలికలతో దానిని భస్మముజేసి, మరికొన్ని రసాయనిక పదార్థముల [మణిశిలతాళకము-అభ్రకము, గంధకము-పాషాణము మున్నగునవి] భస్మములతో గలిపి, ఈ భస్మమును, రాగిని గరగించి దానిలో గలిపినందువలన - బంగారము తయారుజేయు నర్థతి.

ఇటవౌకఅక్షేపణ-నవౌషధులుమూలకముల స్వభావాదులను అణుసంయోగమును-మార్చగల్గిన యనునవి-ఉత్పన్నమగును. రసవాదవిద్య [యనగా నవౌషధీ మూలికల సంబంధమువలన స్వర్ణము తయారుచేయుట.] అసంభవము గాదు. మూలకమును, అణువిచ్ఛేదనమున వానిలోని భాగములను కదలించినను - మరొక మూలకముగా మార్చుజేయుట అసాధ్యమని వాదించు శాస్త్రవేత్తలు-నవౌషధుల అపారశక్తిని గానకున్నారు.

వర్గకృతిలో లభించు నవౌషధులలో [మూలకములేగాక] రస -విష-గంధీ కాదులున్నవనియు, అవి రసాయనిక ప్రక్రియలు జరుపునవనియు వృక్ష శాస్త్రజ్ఞులు వివరింతురు. అట్టివో మూలకములు పరివర్తన, సులభసాధ్యమగును. పొన్నగంటకూర యందు స్వర్ణము-పొట్లకాయలో రజతము-గోగుకూరలో ఇనుము-కోడిగుడ్డులో నెక్కువ భాగము గంధకము గలవనియు, వానిని విడదీయుట సాధ్యమనియు ఎరుగుదుము. మైలతుర్థమును,

(శేష పేజీ తరువాయి)

భ్రాయలేదా! అయినా పర్వాలేదులెండి. ఎవరూ రాకపోతే మిమ్మల్ని ఇంటికి దింపే దార్యత నాది అన్నాడు శరత్.

'హమ్మయ్య'. అనుకుంది చైతన్య. మద్రాస్ స్టేషన్ వచ్చింది.

కాని అక్కడికి ఎవ్వరూ రాలేదు. శరత్ టాక్సీలో చైతన్యను ఇంటి దగ్గరదింపి "వస్తాను" అన్నాడు టాక్సీలో

సంగారెడ్డి మున్సిపాలిటీ

కార్యాలయం

నెం. సి 1/2164/76 తేది 25-1-77

ప్రకటన

సంగారెడ్డి మున్సిపాలిటీకి వార్డ్ కైమ్ లైసెన్స్ సర్వేయర్ ఎదటికి దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఎల్. సి ఇ లేదా ఇటిఐ డ్రాఫ్ట్స్ మన్ డిప్లమా కలిగియున్నవారు పూర్తి వివరాలతో దరఖాస్తులు 15-2-77 వరకు పంపవలెను.

కమీషనర్ అండ్

స్పెషల్ ఆఫీసర్,

సంగారెడ్డి మున్సిపాలిటి

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ

వేలము ప్రకటన

మహబూబ్‌నగర్ డివిజన్‌కు చెందినటు వంటి యిప్పు పుప్పు, సార పిప్పు మరియు మామిడి పండ్ల యూనిట్లు 1977 సంవత్సరమునకుగాను తేది 5-2-1977 ఉదయము 11.00 గంటల నుండి అటవీ శాఖాధికారి కార్యాలయము, మహబూబ్‌నగర్ నందు అటవీశాఖాధికారి. మహబూబ్‌నగర్ గారు లేక వారు నియమించిన యేఅధికారిఅయిన వారిచే వేలముచేయబడును వేలము చేయబడు యూనిట్ల పూర్తివివరములు మరియు వేలపు నిబంధనలు అటవీశాఖాధికారి. మహబూబ్ నగర్ కార్యాలయమునుండి పొందవచ్చును

(సం)

డివిజనల్ అటవీ శాఖాధికారి

మహబూబ్‌నగర్

ప్రకటన

హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు, రెండవ అసిస్టంట్ జడ్జి కోర్టులో-

ఒ.ఎస్. నెం. 1255 ఆఫ్ 74

ఏ.పి. స్టేట్ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్... వాది

మరియు

1. బుచ్చంగారి వీరాగౌడ్ తండ్రి రాయగౌడ్. గజులపల్లిగ్రామం, దొమ్మట్. సిద్దిపేటతాలూకా, మెదక్ జిల్లా
2. మాల లింగయ్య తండ్రి రామయ్య, దొమ్మట్, సిద్దిపేటతాలూకా, మెదక్ జిల్లా ... ప్రతివాదులు

మీవద్ద నుండి రు. 1849-28 వసూలు చేసుకొనుటకుగాను పైన పేర్కొన్న వాది మీపైన కేసు దఖలుపరిచివున్నాడు. కావున మీరు 10-2-77 తేదీ ఉదయం 11 గంటలకు కోర్టులో హాజరై సమాధానం యివ్వవలెను.

పైన పేర్కొన్న తేదీన మీరు కోర్టుకు హాజరు కానియెడల కేసువిచారించి మీ పరోక్షంలో నిర్ణయించబడును.

కోర్టు అనుమతిన

ఎస్. వెంకటరెడ్డి,

అడ్వొకేట్.

ప్రకటన

హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు రెండవ అసిస్టెంట్ జడ్జి కోర్టులో

ఒ. ఎస్. నెం. 836 ఆఫ్ 1975

ఏ.పి. స్టేట్ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్... వాది

మరియు

1. జి. రాయిరెడ్డి (కీర్తిశేషులు)
2. జి. విద్యారెడ్డి తండ్రి అయ్యపరెడ్డి, పెద్దమనూర్ గ్రామం – కొల్లాపూర్ తాలూకా, మహబూబ్‌నగర్ జిల్లా-
3. జి. రామిరెడ్డి, తండ్రి కీ.శే. రాయిరెడ్డి పెద్దమనూర్ గ్రామం, కొల్లాపూర్ తాలూకా, మహబూబ్‌నగర్ జిల్లా.

(1శ ప్రతివాదికి చట్టబద్ధమైన ప్రతినిధులు) ..ప్రతివాదులు

మీవద్దనుండి రు. 2 156-58 పైసలు వసూలు చేయబడుగాని పైన పేర్కొన్న వాదీమీపైన యీకోర్టులో కేసు దఖలుపరచి వున్నాడు. కావునమీరు 2-2-77తేదీ ఉదయం 11 గంటలకు కోర్టులో హాజరై సమాధానం యివ్వవలెను.

పైన పేర్కొన్న తేదీన మీరు కోర్టుకు హాజరు కానియెడల కేసువిచారించి మీ పరోక్షంలో నిర్ణయించబడును.

కోర్టు అనుమతిన

ఎస్. వెంకటరెడ్డి,

అడ్వొకేట్.

ప్రకటన

హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు, రెండవ అసిస్టంట్ జడ్జి కోర్టులో-

ఒ.ఎస్. నెం. 1255 ఆఫ్ 74

ఏ.పి. స్టేట్ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్... వాది

మరియు

1. బుచ్చంగారి వీరాగౌడ్ తండ్రి రాయగౌడ్. గజులపల్లిగ్రామం, దొమ్మట్. సిద్దిపేటతాలూకా, మెదక్ జిల్లా
2. మాల లింగయ్య తండ్రి రామయ్య, దొమ్మట్, సిద్దిపేటతాలూకా, మెదక్ జిల్లా ... ప్రతివాదులు

మీవద్ద నుండి రు. 1849-28 వసూలు చేసుకొనుటకుగాను పైన పేర్కొన్న వాది మీపైన కేసు దఖలుపరిచివున్నాడు. కావున మీరు 10-2-77 తేదీ ఉదయం 11 గంటలకు కోర్టులో హాజరై సమాధానం యివ్వవలెను.

పైన పేర్కొన్న తేదీన మీరు కోర్టుకు హాజరు కానియెడల కేసువిచారించి మీ పరోక్షంలో నిర్ణయించబడును.

కోర్టు అనుమతిన

ఎస్. వెంకటరెడ్డి,

అడ్వొకేట్.

జీవన ప్రవాహం

నుండి దిగకుండానే.

కలేవాడు. ఇంట్లోకి రాకుండానే వెళ్ళిపోతారా! మా నాన్నగారికి ఈ విషయం తెలిస్తే నన్ను తిడతారు.

రండి! కొంచెంసేపు కూర్చొని వెళ్ళవచ్చు అంటూ లోపలికి నడిచింది చైతన్య.

శరత్, చైతన్య నను వరిస్తూ ఇంట్లోకి నడిచాడు.

హాలులోకి రాగానే చిన్నత్తయ్య ఎదురుపడింది

చైతన్య! వచ్చావా: మాతెవరికి తెలియకుండానే పెళ్ళిచేసుకొనివచ్చావా.

ఈకాలపు పిల్లలు మరీ బరి తెగింది పోయారు. మీవ్యవుగా ఉంది ఇంట. చిలకా-గోరింకల్లాగా. లోపలికి రండి అంటిల్య య్యపండకం చదువుతున్నట్లు

అత్తయ్యా! అంటివై రిస్పాహాలంటే పద్దిరిల్లేలా ఏవయాన్ని తెలుసుకొని మాట్లాడండి. కాలుజారితే తీసుకోవచ్చు కాని నోరుజారితే దాలాకష్టము.

ఈయన నాన్నగారి స్నేహితుని కొడుకు. నాకు చైల్డ్ పరిచయం అయ్యాడు. అంతే. నీ ఊహాగానాలతో మా ప్రాణాలు తియ్యకు అంది చైతన్య చేతిలో సూటుకేసుక్రిందవదేసి సోఫాలో కూర్చుంటూ, ఎదుట సోఫా చూపిస్తూ కూర్చోండి శరత్‌చంద్రగారు అంది చైతన్య.

అత్తయ్యా: నాన్నగారేరి.

స్నానం చేస్తున్నారు. అదిగో వస్తున్నాను అంటూ వంటగదిలోకి వెళ్ళింది

చైతన్య సోఫాలో నుండి లేస్తూ ఈయన మీ మిత్రుడి అబ్బాయట.

మీరు మాట్లాడుతూఉండండి. నేను స్నానంచేసి వస్తానంటు వంటగదికేసి నడిచి—]

అత్తయ్యా! వాళ్ళకు కాఫీ పంపించు అంటూ స్నానాల గదికేసి నడచింది చైతన్య.

'నీపేరేమిటన్నావు అబ్బాయి'

నేనేమీ అనలేదండి అన్నాడు శరత్ అమాయకంగా.

'ఓహో గడుసువాడివే' అనినవ్వాడు పురుషోత్తమరావుగారు.

కాఫీ తెచ్చినావిడను చూపిస్తూ ఈమె నా రెండో చెల్లెలు కనకదుర్గ.

మొదటి చెల్లెలు మొన్నగురువారము నాడువెళిపోయింది. అందుకే చైతన్యను రమ్మని టెలిగ్రాం ఇచ్చాను.

ఏమిటో ఈ జీవితాలు. నీటిమీది బుడగలు. మృత్యువు వచ్చి మీదపడే వరకు తెలియదు.

ఈరోజు చూసినవాళ్ళు రేపు ఉండటములేదు. సృష్టి ఎంత చిత్రమనిపిస్తోంది.

ఏమిటో నాగోడవతో నిన్ను విసిగిస్తున్నాను అన్నారు పురుషోత్తమరావు గారు శరత్ వైపు తిరుగుతూ.

మీరు విచారించకండి. అందరమూ పోవలసిన వాళ్ళమే. ఇవ్వాళకాకపోతే రేపు. మనం ఎంత బాధపడ్డా పోయిన వాళ్ళరాదు అన్నాడు శరత్.

ఆఁ అన్నట్లు నా గురించి చెప్పటమే మరిచాను. నా పేరు శరత్‌చంద్ర. హైదరాబాద్‌లొడాక్టరుగావనిచేస్తున్నాను. మేచిన్నవాటి మిత్రుడు కోటేశ్వరరావు బహుశా మీకు గుర్తుండి ఉండవచ్చు. వారు మా నాన్నగారు అని అన్నాడు శరత్.

ఓహో! కోటేశ్వర్రావు కొడుకువా! మరి చెప్పవేం:

వాడు నేను చిన్నప్పుడు ప్రాణానికి ప్రాణముగా ఉండేవాళ్ళము.

ఓహో! ఆ రోజులే వేరు. చెలువులో ఈతకొట్టటం, చింతచెట్లెక్కటం ఏఏవిచేసినా ఇద్దరంకలసి చేసేవాళ్ళం. నీవు కోటేశ్వర్రావు కొడుకువా అంటూ శరత్‌ని కౌగలించుకొన్నారు పురుషోత్తమరావుగారు.

కొంచెముసేపు మాట్లాడిన తరవాత 'వస్తానండీ' అంటూ శరత్ లేచాడు.

మంచివాడివే. ఈ రోజు ఇక్కడుండి రేపు వెళ్ళదువుగాని అంటూ శరత్‌కి మాట్లాడటానికి అవకాశం ఇవ్వకుండా వంటగదికేసి నడచి—

దుర్గా! భోజనం ఏర్పాట్లుచూడు అంటూ చెల్లిని పురమాయించాడు.

చూడు బాబూ! స్నానాలగది అక్కడుంది. స్నానంచేసిరా! ప్రయాణ బడలిక తీరుతుంది.

శరత్ స్నానము, భోజనముచేసి. సాయంకాలము వరకు ఆనందముగా వాళ్ళతో గడిపి.

నేని వెళ్తాను, నన్ను అనకండి. మిత్రుడు ఎదురుచూస్తుంటాడు. మీ మాట త్రోసివేసినందుకు మరోలా భావించకండి అన్నాడు శరత్ వినయముగా చేతులు జోడించి.

మంచిదోయ్! హైదరాబాద్‌లోనేగా నీ వుండేది. అప్పుడప్పుడు మా ఇంటికి వస్తూండు.

"వస్తానండి చైతన్యగారు"అన్నాడు శరత్ చైతన్య వైపు చిలిపిగా చూస్తూ.

చైతన్య సిగ్గుతో మొగ్గలా నవ్వుతూ అప్పుడప్పుడూ వస్తూఉండండి అంది.

శరత్ కనుమరుగయ్యేంత వరకు చూసి ఇంట్లోకి వచ్చింది.

రాత్రంతా శరత్ రూపమే తన కళ్ళలో మెదలసాగింది.

ఆ విధముగా పరిచయమై క్రమక్రమంగా. దినదిన ప్రవర్ధమానంగా మొగ్గగా వున్నించి వికసించి, పరిమళించి, శరత్-చైతన్యల స్నేహం ప్రేమగా మారింది.

దానికి పురుషోత్తమరావుగారి అంగీకారము తోడయింది.

పెద్దల అంగీకారం అయిన తరువాత ప్రేమ పెళ్ళిగా మారటం ఎంత సేపు. అదే జరిగింది శరత్ చైతన్యల విషయంలో.

శరత్‌తో చైతన్య వివాహము నిశ్చయమైంది పెద్దల సమక్షంలో.

ఆనాడు శరత్—చైతన్యతో-

"చైతన్యా. నాకు రెక్కలుంటే ఆకాశములో ఎగిరిపోవాలని ఉంది అన్నాడు చైతన్య కళ్ళలోకి పాలవళ్ళంగా చూస్తూ.

ఆ మాట ఏ దుర్ముహూర్తాన అన్నావో అదే నిజమయింది.

ఆ రోజు..... ఆ రోజు.....

హుం భగవాన్! ఏ కన్నెపిల్ల జీవితంలోకి రావద్దు అలాంటి భయంకరమైన రోజు

చైతన్య బుర్రలో ఆలోచనలు గిర్రున తిరుగుతున్నాయి. కళ్ళలోని అశ్రువులు ఏకధారగా కారిపోతున్నాయి చైతన్య సోఫాలో తలపట్టుకొని కూర్చుంది. తలపట్టుకొన్న తల నిండా గొట్టుకొన్న వదలని ఆలోచనలు చైతన్యను తరిమి తరిమి కొడుతున్నాయి.

చైతన్య తలమించి స్నానముచేసి శరత్‌కి ఇష్టమైన పింక్ కలర్ పారన్ సైల్క్స్ చీర కట్టుకొని, అదే రంగు బౌకెట్టు చెవుకొని మెడలో ముత్యాల హారముతో గాలికి ఎగిరెగిరి పడుతున్న జుట్టును విసురుగా వైకి త్రోసుకొంటూ శరత్‌కై నిరీక్షిస్తుంది.

ఆ నిరీక్షణలో క్షణం ఒక యుగమై పోయింది.

అబ్బా! ఇంకా రాలేదేంటి పది గంటలకే వస్తానన్న శరత్ పదకొండు అయినా రాలేదేం.

నిశ్చయతాంబూలం నాటికిచీర కొనాలట. నేను రేపు పదిగంటలకే మీ ఇంటికి వస్తాను. రెడీగా ఉండు. ఇద్దరము వెళ్ళి పెళ్ళి చేద్దాము. ఏమంటారు మహారాణీగారు అన్నాడు శరత్ నిన్నపాయంత్రము ఇంటికివచ్చినప్పుడు చిత్రము! మహారాజుగారూ తమరి ఆజ్ఞ అంటి కాను.

అబ్బ 11-30 అయింది ఇంకారాలేదు. ఇంట్లో నుండి గేటువరకు. గేటు నుండి ఇంట్లోకి నడుస్తున్న చైతన్యను చూసి, పురుషోత్తమరావుగారు ఎందుకమ్మా అంత కంగారు. వస్తాను అన్నవాడు రాడా. ఏ పెండ్స్ ఎక్కువ మంది ఉన్నారేమో. వస్తాడు నీవు లోపలికిరా.

తన మనసులోని మాట గ్రహించినందుకు చైతన్య సిగ్గుపడింది.

నేను అందుకొరకు కాదు పోస్టుమ్యాన్ వస్తాడేమోనని అంటూ తన గదిలోకి వెళ్ళింది.

పురుషోత్తమరావుగారునవ్వుకొన్నారు

ఒంటిగంట ప్రాంతములో శరత్ ఫ్రెండ్ చెమటలు కక్కుకుంటూ వచ్చి పురుషోత్తమరావుగారూ అంటూ వరండాలో నుండి కేక పెట్టాడు.

గదిలో చదువు కొంటున్న చైతన్య, హాల్లో నిద్రపోతున్న పురుషోత్తమరావుగారు వరండాలోకి వచ్చి ఏమిటి అన్నారు ఏక కంఠముతో.

మరే! మరే! మన శరత్ స్కూటర్ మీద వస్తుంటే-

స్కూటర్ మీద వస్తుంటే!

యాక్సిడెంట్ అయింది.

ఉస్మానియాలో చేర్చారు.

మీ పేరు కంవరిస్తుంటే వచ్చాను, వెంటనే రండి అంటూ గబగబ చెప్పి, వచ్చినంత వేగంగా వెళ్ళిపోయాడు.

ఆ మాటతో పురుషోత్తమరావుగారు, చైతన్య విశ్వేస్థలైపోయారు.

కొన్ని నిముషాల తరవాత పురుషోత్తమరావుగారు తేరుకొని రా! చైతన్యా అంటూ బయటకు పడిపించారు.

హాస్పిటల్‌కి ఎలా చేరారో కూడా చైతన్యకి తెలియదు.

వంటి నిండా కట్లతో బెడ్‌పైన పడుకోబెట్టి డాక్టర్స్ గ్లూకోస్. ఆక్సిజన్ ఎక్కిస్తున్నారు:

చైతన్య ఏడ్వసాగింది.

డాక్టర్స్ పురుషోత్తమరావుగారితో ఈ రాత్రి గడిస్తేగాని చెప్పలేమంటున్నారు.

పురుషోత్తమరావుగారి కళ్ళు నిండుకొన్నాయి.

చైతన్య కట్టుకొన్న ఆశాసౌధాలు కూకటి వ్రేళ్ళతో కూలిపోతున్నాయి.

శరత్. చైతన్యలను చూస్తూ— భగవాన్! ఈ ప్రేమజీవులను విడదీయకు అంటూ చేతిమీటలతో కళ్ళు తుడుచుకోసాగారుపురుషోత్తమరావుగారు.

చైతన్యా! అంటూ నీరసంగా మూలిగాడు శరత్.

ఏమిటండీ! అంటూ బెడ్ దగ్గరకు వెళ్ళింది చైతన్య.

నీకు అన్యాయం అయిపోయింది. నేను బ్రతకలేను. ఇక కొద్ది క్షణాలే బ్రతికేది. నీ జీవితం మూడు పువ్వులు ఆరుకాయలుగా విలసిల్లాలి. నావల్ల నీ జీవితం మోడుబారటానికి వీలులేదు. అలా అని నాకు ప్రమాణం చెయ్యి అన్నాడు అతికష్టంమీద చేయిజాపుతూ.

శరత్! నన్ను చిత్రవధ చెయ్యకు. నీవు లేని నా ఈ జీవితం అడవిలో గాచిన వెన్నెల. నీతోటే నాజీవితం.

చైతన్యా! నీవు అలా మాట్లాడకు నీవు నామాట వినకుంటే నా ఆత్మ శాంతించదు. నా చేతిలో చెయ్యి వేయి అన్నాడు శరత్.

చైతన్య శరత్ చేతిలో చెయ్యి వేసింది. చైతన్య చేతుల్ని తన గుండెలపై చేసుకొని అలాగే ప్రాణము వదిలాడు శరత్.

చైతన్య నిర్జీవప్రతిమ అయిపోయింది కొన్ని క్షణాలపాటు.

(ఇంకాఉంది)

కన్నీటి వ్యాఖ్యానం

ఈ విషాద వీధిలో
కోరికల కారకలు తుపుకు తీస్తున్నాయి.
దురదృష్టరాహువు నన్ను కబళించింది.
అవిశ్వాసాల నీలినీడలు
అంతరాన్ని కప్పివేస్తున్నాయి
నా సంకల్ప క్షీరం విరిగిపోయింది.
విధి—
నా గుండెపై దారల కొంతల
బంధరాళ్ళను నడచింది
ఆందోళను తుపాను చెలరేగింది
అలజడి చెన్నంటి తరుముకొస్తుంది.
బిక్కు చచ్చి ఆశ యెగిరి పోయింది
రెక్క విచ్చి ఆప్లోదం యిగిసి పోయింది.
ఎవరి ఆశ్రయ భద్రం నీడ లేదు
ఎవరి ప్రోత్సాహ చేయూత అందలేదు
వరాలం నన్ను చూసి పక్కున నవ్వింది.
నేను—
నా జీవితానికి కన్నీళ్ళు
భాష్యానం చెప్తున్నాయి

ఆసాని కృష్ణ

లఘుపరిశ్రమలకు అపరిమితఅవకాశాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లఘు పరిశ్రమల సత్వరాభివృద్ధికి అన్ని జిల్లాలలో 1974 మేలో రిజిస్ట్రేషన్ ఉద్యమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఈ విషయంలో ప్రజల నుండి మంచి ప్రోత్సాహం లభించింది. ఈ ఉద్యమ కాలంలో లఘు పరిశ్రమల రంగంలో 36 కోట్ల పెట్టుబడితో 4,800 కొత్త పారిశ్రామిక యూనిట్లను ఏర్పాటు చేశారు. ఇందువల్ల 38 వేల మందికి ఉపాధి పొందగల్గారు లభిస్తున్నాయి. అంతేగాకదు. 140 లక్షల పెట్టుబడితో కూడిన పెయ్యికి పైగా చిన్న చిన్న వ్యాపారాలను కూడా చేపట్టారు. దీనివల్ల 2,400 మంది విద్యావంతులైన నిరుద్యోగులకు ప్రయోజనం కలిగింది. రెండు కోట్ల వాటా పెట్టుబడి ధనంతో కూడిన 606 యూనిట్లు అప్పుడే ఉత్పత్తిని ప్రారంభించాయి. కేంద్ర ప్రభుత్వ

పగపట్టినప్రకృతి

ఎస్.పి. లక్ష్మీనారాయణరావు

చేతకందినకూడు నోటికందకపోయే
గడ్డవోలే తుపాన్ వచ్చి తన్నుకుపోయే
పంటనీరులు మంటకలిసే
బక్క రైతుల నిట్టూర్పులు
మింటికెగిసె
తుపాన్ చేసిన కీలకృత్యమా!
ప్రకృతి చూపిన రాక్షసత్వమా!
విధిచేసిన వికటాట్టహాసమా!
అయ్యో! ఎంత దారుణం
జరిగింది కదా
పరిశపించిపోతుంది బాధతో నా ఎద
ఒక్కటా రెండా 30 లక్షల టన్నుల
ధాన్యం
అంతా అయిపోయింది సర్వనాశనం
పెంచినట్టే పెంచింది ఇన్నాళ్ళే
మరి నిలువున ముంచింది ఆ నీళ్ళే
మూరుసార్లు దెబ్బమీద దెబ్బకొట్టింది
కసివట్టిన రివాళీశె వెన్నుపోటు
పొడిచింది
కూడులేక గూడులేక
ఈ పొరనష్టాన్ని చూళ్ళేక
నగంచచ్చి నీల్గుతున్నారు
బాధతో మూల్గుతున్నారు
అన్నపూర్ణకా యీ ఆపద
ఆంధ్రదేశానికా యీ ఆపద
వద్దు వద్దు అలా జరగొద్దు
దేవతలా, దాతాలారా
దయామయులారా, దర్మాత్ములారా
మానవత్వానికిది మంచి తరుణం
చేయూత నివ్వడం మన విద్యుక్త
ధర్మం

ఉపాధి పెంపుదల కార్యక్రమం క్రింద రాష్ట్రంలో 7610 యూనిట్లను నెలకొల్పారు. ఇందువల్ల 27,762 మందికి ఉపాధి లభిస్తుంది. పరిశ్రమల శాఖ, ద్యాంకులు యితర సంబంధిత ఆర్థిక సహాయక సంస్థలు అక్కడికక్కడే సమస్యల మంజూరీలు యివ్వడానికి వీలుగా రాష్ట్రంలోని అన్ని ప్రధాన పెంపుదల కేంద్రాలకు వత్తించేవిధంగా ఒక క్రొత్త ఉపాధి పెంపుదల ఉద్యమాన్ని ప్రారంభించాయి. ఇంతవరకు 16 జిల్లాలలో 2672 కేసులకు మంజూరీ లభించింది.

రాష్ట్రంలో గత సంవత్సరంలో హైద్రాబాదులోని భారత భారీ విద్యుత్ పరికరాల పరిశ్రమ, హిందూస్తాన్ విమాన నిర్మాణ పరిశ్రమ, విశాఖపట్నంలోని హిందూస్తాన్ నౌకా నిర్మాణ పరిశ్రమ, భారత భారీ ఫలకాల పరిశ్రమ వంటి ప్రధాన పబ్లిక్ రంగ పరిశ్రమలకు, విశాఖపట్నంలోని కాల్‌టెక్స్, కోరమండల్ ఎరువుల పరిశ్రమవంటి ప్రైవేటు రంగ పరిశ్రమలకు అనుబంధ పరిశ్రమలకు అభివృద్ధి పరచడానికి వీలుగా గత సంవత్సరం పరిశ్రమల శాఖలోని అనుబంధ పరిశ్రమల విభాగం వారు ప్రధాన కృషిని ప్రారంభించారు.

రాష్ట్రంలోని లఘుపరిశ్రమల యూనిట్లకు ఆర్థిక వనరులను సమీకరించడానికి, తద్వారా లఘు పరిశ్రమలను త్వరితగతిని అభివృద్ధి పర్చడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసింది.

పబ్లిక్‌రంగంలో ప్రధానఆర్థిక సహాయక సంస్థ అయిన ఈ కార్పొరేషన్ లఘుపరిశ్రమల రంగంలో పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి అనేక మంది ఔత్సాహిక పారిశ్రామిక నేతృత్వలకు సహాయపడుతున్నది. 442 యూనిట్లకు మొత్తం ఎనిమిదికోట్ల 12 లక్షల మేరకు ఆర్థిక సహాయాన్ని ఈ కార్పొరేషన్ మంజూరు చేసింది. వివిధ జిల్లాలలో నిరంతర పారిశ్రామిక ఉద్యమాలను నిర్వహించిన కారణంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు ఈ కార్పొరేషన్ సహాయం అందుతున్నది.

మౌలిక సౌకర్యాల కార్పొరేషన్

రాష్ట్రంలోభారీ,మధ్యతరహాపరిశ్రమల తోపాటులఘుపరిశ్రమలనుకూడాఏర్పాటు చేసి అభివృద్ధివరచే ప్రధాన లక్ష్యంతో ఈ కార్పొరేషన్ ఏర్పాటు చేయబడింది. దాదాపు అన్ని జిల్లాలకు వర్తించే 86 పారిశ్రామిక వాడలు, 24 పారిశ్రామిక అభివృద్ధి ప్రాంతాలపై ఈ కార్పొరేషన్ పర్యవేక్షణ వహిస్తున్నది. అనుబంధ పారిశ్రామిక వాడల కార్యక్రమం క్రింద రామపంట్రాపురంలోని భారత భారీ విద్యుత్ పరికరాల పరిశ్రమలో 18 షెడ్డులను ఈ కార్పొరేషన్ నిర్మించింది. 1975 సంవత్సరం నుండి అవి పనిచేస్తున్నాయి. అనుబంధ వస్తువుల ఉత్పత్తి చేపట్టడానికి 16 షెడ్డులను అప్పుడే ఈ పరిశ్రమలోని ఉద్యోగులకు కేటాయించారు.

పారిశ్రామిక వాడలలో 578 షెడ్డులు ఉన్నాయి. ఈ యూనిట్లలో 42 కోట్ల విలువచేసే వస్తువులు ఉత్పత్తి అయ్యాయి. దాదాపు 14 వేల మందికి ఉపాధి కల్పించారు. దానికితోడు రాష్ట్రంలోని పారిశ్రామిక అభివృద్ధి ప్రాంతాలలో ఇంతవరకు 500 ప్రయివేట్ యూనిట్లు ఏర్పాటు అయ్యాయి. పటన్‌చెర్వులోని పారిశ్రామికాభివృద్ధి ప్రాంతాలలో గణనీయమైన స్థాయిలో లఘుపరిశ్రమలను ఏర్పాటు చేసుకుంటంలో అది ఎంతోమందిని ఆకర్షిస్తున్నది. ఈ ప్రాంతంలో 61 పరిశ్రమలకు 720 ఎకరాల విస్తీర్ణాన్నికేటాయించారు. ఈ పరిశ్రమలలో 75 కోట్లు పెట్టుబడి పెడుతున్నారు. ఇందువల్ల 5740 మందికి ఉపాధి సౌకర్యాలు లభిస్తాయి.

ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్

రాష్ట్రంలో సమష్టిప్రాతిపదికగాను, వ్యష్టిగాను లఘుపరిశ్రమలను ఏర్పాటు చేసి పెంపొందించడంలో ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ కీలకమైన పాత్ర వహిస్తున్నది. ఈ కార్పొరేషన్ ఇంతవరకు 131 లక్షల పెట్టుబడితో కూడిన 65 పథకాలను మంజూరు చేసింది. ఈ విధంగా రాష్ట్రంలో కార్పొరేషన్ల ద్వారాను ఇదివరకే తీసుకున్న ప్రోత్సాహక చర్యలద్వారాను అధిక సంఖ్యలో పరిశ్రమలు ఏర్పాటు కావడానికి అపారమైన అవకాశాలు ఏర్పడ్డాయి. ఇందువల్ల గణనీయంగా ఉపాధి సౌకర్యాలు పెరిగి నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి దోహదం కలుగుతున్నది.

రష్యాలో టీచర్లకు ఇచ్చే సౌకర్యాలు

సోవియటుయూనియనులోని, 117వేల గ్రామ పాఠశాలలలోని 803 లక్షల మంది బాల బాలికలకు బోధిస్తున్న 15 లక్షల మంది ఉపాధ్యాయులు ఉన్నారు. సోవియట్‌లో గ్రామ విద్యాలయాల కేటు పంటి ప్రాముఖ్యం వుందో యీ అంశాల వల్ల తెలుస్తున్నది.

గ్రామంలో ఉపాధ్యాయుడికి చాలా గౌరవం వుంటుంది. తమపిల్లల చదువుకి. ఏదన్న సలహా కోసం గ్రామస్థులంతా ఆయన వద్దకెడతారు. గ్రామోపాధ్యాయుడికి వట్టిరిత్యావున్న హోదా, సౌకర్యాలు, సౌలభ్యాలు చాల అధికం

విద్యారంగంలో పనిచేస్తున్నవారికి జీతంతో దీర్ఘమైన సెలవు వుంటుంది. టీచర్లకు ఉచితంగా యిళ్లు యిస్తారు. సాధారణంగా యిల్లు స్కూలు వున్న చోటనో, సమీపంలోనో వుంటుంది. 3 కిలోమీటర్ల కన్న ఎక్కువ దూరంలో వుండదు. ఆ కుటుంబంలో యింకా సంపాదన పరులు వున్నా ఆయనకు యీ సౌకర్యాలన్నీ యిస్తారు. తన స్వంత యింట్లో కాపురం వుంటే ఆ యింటి మరమ్మతులు వగైరాకు డబ్బులివ్వరు. ఇతర సౌకర్యాలు మాత్రం యిస్తారు. ఇప్పుడు టీచర్లకు ఉచితంగా పాపు హెక్టారు భూమి యిస్తున్నారు.

ఎవరన్న స్వంత యిల్లు కట్టుకొంటామంటే 2 వేల రూబుళ్లు రుణం యిస్తారు. రుణం యిచ్చిన ఐదవ ఏడాది నుంచి పదవ ఏడాదిలోగా రుణం తీర్చాలి. ఆ రుణంమీద వడ్డీ ఏడాదికి 2 శాతం వుంటుంది.

ఉపాధ్యాయుడు వింతను పుట్టుకున్నాక ఆ యిల్లు. గ్రామ ఉమ్మడి సౌకర్యాలు. భూమిఅనుభవం అతనికి ఉంటాయి. కనీసం 10 ఏళ్లు పనిచేస్తే ట్రీటుకి యీ సౌకర్యాలన్నీవుంటాయి,

పోర ఉండేవారు. అయిన ఉన్నప్పుడు కానాపనులయ్యాయి. మా పూరి రోజు కొరకు ఐదు పైలు ఇచ్చాడుగానే పదిహేనుమైళ్ళే పోయించారు. పోయించిన రోజు ఎంతమంచిగుండనుకున్నారు అయిన సర్దుగుండ సర్దిచేసుకు అతి కష్టమున పుడతాం. మొత్తం పోయిందక ముందే బదిలీ అయిపోయారు. ఇంకా మిగిలింది ఏడు పోయిత్తే రోజు మీ పేరు చెప్పుకు బతుకుతాం"అన్నాడు.

మరొకరు సన్యాసిరావు దగ్గరకు వెళ్ళి రెండేలు సన్యాసిరావు దగ్గర ఉంచారు. సన్యాసిరావు కళ్ళు చెదిరి పోయాయి. యీ డాన్స్ పోతే దొరక దనుకున్నాడు. రెండువేలపై ఓ పుస్తకముంచి వారివంక చూస్తూ" మీ ఊర్లో కర్నాలు, మెలిపికేల్ లేవా అన్నాడు సన్యాసిరావు.

పదిమందిలోని మరొకరు "ఎందుకు దొర దొరసానులున్నారు దొరలు లేరు. మాపూరి దొరలు రోడ్డుపోయిత్తామని పదిహేలు జమచేసుకొని పారిపోయారు. మా దొరలకు ఇల్లా. ఆకిలా, మా నోటిలో ఆనద్దకాన రోజు తాగడానికి, బస్తీలు తరగడానికి అన్ని అమ్మేసారు. మాదొరలంతా నమ్మాం. రోడ్డు పోయి తొరుగదా అనుకున్నాం నమ్మినందుకు మా ఊరోల్లందర్ని బస్టేలు ముంచి వెళ్ళిపోయాడు దొర" అన్నాడు.

సరే యీనెలలోనే రోడ్డుపని స్టార్ట్ చేయిస్తా. ఏడు వెళ్ళండి అన్నాడు సన్యాసిరావు. మరొకడు "దొర రోడ్డయ్యాక మిమ్మలను మా పూరికి రీడు కెళ్ళి పెద్ద సభ ఏర్పాటు చేయిత్తాం దొరచేయబట్టే రోడ్డొచ్చిందని చెబుతాం. రోడ్డయ్యాక మరో పెయ్యిరూపాయలు కుమీగా ఇత్తాం" అన్నాడు. సన్యాసిరావు పదిమందిని పంపించేసాడు.

అరుగంటలు జారిపోతుంది. ఓటోకి గస్తులందరూ వెళ్ళిపోటన్నారు. సన్యాసిరావు ఏంచేయాలా అని ఆలోచిస్తున్నాడు. అంతలో సర్వాంతర్యామి రావడంతోదిగంబరిగుర్తుకువచ్చింది.సర్వాంతర్యామిని కౌగలించుకొని "నేను... నేనుచెప్పిందా" అన్నాడు. ఇద్దరు నవ్వుకున్నారు. కారులో కుర్చున్నారు. కారు విమానంలా హోటల్ క్వాలిటీ వైపు దూసుకుపోయింది.

సర్వేజనాస్సుఖినోభవంతు

(శేష పేజీ తరువాయి)

మళ్లీ గుర్తు చేసారు సీరసం. "నేను చెప్పింది మర్చిపోతే మీవాన్ని కూడా మర్చిపోయినట్లే" ఓకే వెళ్లిపస్తావా సీరసం అంటూ తనే పంపించి కుర్చీలో కూర్చున్నాడు సన్యాసిరావు.

సర్వాంతర్యామికి సన్యాసిరావును చూస్తుండగానే ఒకే నవ్వు వచ్చింది. "ఓరేయ్ సన్యాసి మొన్న సీరసంగాడిపై నేను చేసిన కంప్లైంటు ఏమయినట్టు. దానిపై ఏమైనా రాబట్టావా లేదా" అన్నాడు సర్వాంతర్యామి. "ఓరేయ్ సర్వాంతర్యామి ఎంత తెలివితక్కువ వద్దమ్మను కానురా. వాడి ఉద్యోగమే పాతుంటున్న బెదరింపులో పెయ్యి రాబట్టగలిగాను"అన్నాడు సన్యాసిరావు. "ఐతే ముందుగా చెప్పవేం. మరి నావాటా" అన్నాడు సర్వాంతర్యామి.

"ఓరేయ్ సర్వాంతర్యామి ఎప్పుడు డబ్బు—డబ్బు—డబ్బు నీకు మహా డబ్బు సిద్ధిరా. ఏవైనా జలసా మాటలు చెబ్తావనుకోమోనని నే

(వెనుక పేజీ తరువాయి)

[illegible] తెలిసిన వారైనను, [illegible] ఈ రహస్య విద్యయొక్క [illegible] యోగము నెరుగక, వంటా[illegible] వస్తువుల నిష్పత్తి స్ఫుట [illegible] గానెరు. నేటికిని ఇందు [illegible] గుచున్నారు. అయా ఓషధు [illegible] మేము. నేయే నిర్ణీత పరి [illegible] లో గలుపవలయునో ఎరుగని [illegible] ప్రయత్నించుచో, నిత్య [illegible] నిశ్చయముగా నగును [illegible] రసములు ప్రళయము లోఁబడ [illegible] గార — బనను విద్యగలదని ప్రతిపాదించు "వాస్తవార్థము" నెఱుగ జేయుటయే యగును.]

ఈ నిత్యనాథ సిద్ధుడు పార్వతీ పుత్రుడని తన్ను నిర్దేశించుకొను. రస రత్నాకర వాద ఖండమున—"ఆయితే కపక్ష దివ్యం దేవాదిరసం ముక్త మమోఘం" "తస్యమూత్రపురీషాద్యా స్సర్వ లోహ నిరాంచనమ్" "సత్యం కథితం శివోదితమ్"— అని శ్లాఘించుచు, రసరూపి రెండు పందల యోగములు [పద్ధతులు] జెప్పి యున్నాడుగాని అందు కొన్ని ఎడల తప్పులవచ్చుటకుఁ గాన వచ్చు చున్నవి. అట్టి సంబంధ యోగములను పేర్కొనుట వలన ఈవిద్య నీ సిద్ధుడు గోప్యముగా నుంచదలచినట్లు వ్యక్త మగుచున్నది.

ఈవిద్య సిద్ధింపదనియు- పారదము నుండి మరొక మూలకము వేరుజేయ రాదుగాన-బంగారము వెలికి తీయుట అసంభావ్యమనియు కొందరు వివరించు చున్నారు. ఇది మూలకమునుండి మూలకమును వేరుజేయుటగాని, మూల కమును మార్పుజేయుటగాని కానేరదు. శివిద్య విద్యుస్మలామావంటి ఒక ప్రక్రియ. విద్యుస్మలామాయనగా లోహ మధ్య మరొక లోహము దాహ్యమున [illegible]. ఈ రసాయనిక చర్య అంత [illegible]వ జరుగును. అనగా "రా గి" [illegible] మధ్య "పాదరస [illegible] భస్మము" జేరి - రెంటి [illegible] వలన జరుగు రసాయనిక [illegible]-వాగికి గల "కిలము" [illegible] [ప్రత్యేక లక్షణము] [illegible] కొందు. ఇది సర్వ విధముల [illegible] నిత్యనామ రస రత్నాక [illegible]గా వరిశీలించిన ఈవిద్య [illegible] స్ఫుటముగా నవగత మగును. ఇందలి రసాయనిక చర్య

హిరణ్యా విద్య

పారదమున లేని — "బంగారము"ను వెలికి తీయుటగాదు. పారద సహాయ మున "రాగి"కిగల "సహజ స్వభావ మును"ను మార్చుట. రెండు మూలక ములు గలవి-"స్థానభ్రంశ పద్ధతిన" మరొక- "స్వభావము" నొందుట ప్రకృతి సిద్ధము. [ప్రాణవాయువు- ఉదజని గలవి "జలము" ఏర్పడినట్లు] [దీనినే "ఉభయ వియోగమని" శాస్త్రజ్ఞులు పేర్కొందురు.]

ఇంకను వివరముగా వివరములు వలయువారు రసేంద్రమంగళ, రస రత్నాకర, రస తంత్రాది గ్రంథము లను పఠింపవలయును. ఇందువలయో గించు కొన్ని మూలికలను, రసవల్లకర కాదు రు విశదముగా వివరించి యున్నను, ప్రధాన మూలికలు-గుప్తముగా నుంచ బడినవి- శ్రీ సూర్యాది మంత్రములలో జూపబడి యున్నవి. [వానిని విశ్లే షించి చూపగలను.]

ఆయుర్వేద వైద్య విద్యా నిష్ణాతు లును, రసాయన శాస్త్రజ్ఞులును, మంత్ర శాస్త్ర వేత్తలును, అనుభవజ్ఞులును గలిగి చర్చించి, ఈవిద్యల అస్తిత్వ మును గుర్తించి, రసేంద్ర మంగళ, రస రత్నాకరాదులను అధునికానుభ వములు దృష్ట్యా పరిశీలించి, సమగ్ర విషయ వివరణ గావింతురను నాశయే నా ఈ వ్యాసమునకు, ఉత్ప్రేరకమై నది. సంపూర్ణ వివరణ ప్రకటించు టకు- ఈ వివరింపబడబోవు ఓషధుల యొక్క స్వరూప స్వభావ గుణలక్షణా దులగు వివరములును, ఇతర మూలక ములపై వాని చర్యల ప్రభావములును, ఎఱుగరామి [ఆయుర్వేద శాస్త్రావిజ్ఞత] ప్రతిబంధకమైనది.

ఈ విద్యా రహస్యమును పూర్వు లగు కవీశ్వరులును తెలిసి కొని యుండి రనుటకు నిదర్శనముగా ఆంధ్ర కావ్య ములనుండి కొన్ని భాగములనిట ఉదహ రింతును.

సీ॥ నిర్నిద్ర హుర్యాద్రి నీవప్రసూనాభి
రామాంబురాశి తరంగ మనగ
భానుబిల్ల గళత్తి భగ్న తమోవృ
థల్ల నిర్వ్యద్రక్త పంక మనగ
రజనీ సుధాకర రత వియోగ నిధాన
కామ ప్రతాపాగ్ని ధామ మనగ
సంధ్యావిదేవతా చాయసీర వ్రాత
పద్మరాగ ప్రభా పటల మనగ
కాలరస వాది బ్రహ్మాండగోళమెల్ల
చిత్ర బుద్ధి సువర్ణంబు చేయదలచి
ద్యుమణి శిఖమీద జల్లు సింధూరరాజి
యనగ నొప్పారె నటణ శోణాంశు రాజి

(కాళహస్తి-ధూర్జటి - ద్వితీయ 137(ప్రసవశరాఖ్య యోగి బహుళంగుల ధావనలచ్చి నిశాంత మంతయున్ వినువుగ జేయు... [మనుచరిత్ర- పెద్దన-]

తల్లి చన్నుబాలు తాజంపు వాలును రుద్ర వీర్యమునకు భద్ర పరచి దాని భూతిజేసి తామ్రంబుపై జల్లు విశ్వదాభి రామ వినురవేమ.

పాము చేపచెచ్చి పరగ కప్పనువిచి వదుస దీని నగ్ని వండి ఉంచి రాగికరగిపోయరమణ హేమంబౌను విశ్వదాభి రామ వినుర వేమ.

[ఇట్లే సృష్టీకరణ పద్ధతి వివరించు వేమన పద్యములు చాల గలవు.]

[సంస్కృత కావ్యములలో నీ సం దర్భమున నుదహరింప దగిన శ్లోక ములు లభ్యముగాలేదు. గాని వేద భాగములు-మూడు-అర్థ శాస్త్రార్థము లలో [నీ ప్రస్తావనగలవి] పదునగా ప్రకటింపబడి — వాఙ్మయ వ్యాసమున వానిలోని ఓషధులన్నియు సమన్వయ పట్టికగా జూపబడి- విధానము సార్వ జనీనంత స్పష్టముగా ననంతరము వివ రింపబడును.]

* * *

హిరణ్యా విద్య గాయత్రి మంత్ర మున నున్నదంటిని [శ్రీ సూక్తమునను కృష్ణ యజుర్వేదమునను గలదంటి నా భాగములను మరొక ప్రకరణమున వివరింతును.] హిరణ్య విద్యను [అమృత విద్యను] ప్రతిపాదించుచున్న గాయత్రి మంత్రము, మృత్యుంజయ మంత్రము, శ్రీసూక్తము సకలవిద్యా స్వరూపుడగు పరమేశ్వరుని "సర్వో జాత" ముఖమునందు జన్మించినదిగాన పరస్పర సంబంధ బంధితములై యున్న వనుట కీశ్లోకము ప్రమాణము-

"శుద్ధ విద్యాచ దాలావ ద్వాదశార్థ మతంగినీ
ద్విజిత్వ సాధనీ విద్యా గాయత్రి వేదమాతృకా
గాణాపత్యం కార్తికేయం మృతు ఉన్నీల కంఠకం
త్ర్యంబకం జాతవేదశ్చ తథా ప్రత్యంగిరా దయః
సర్వోజాత ముఖోద్భూతా పైదికాస్తు ద్విజోటయః"

పరావర విద్యలను నామాంతరమున ముండకోపనిష్ప్రతిపాదితములైన ఈ విద్యలు గాయత్రీ మంత్రమున నిక్షే పింపబడియున్నవనుటకు ప్రమాణము గాయత్రీ పంజర స్తోత్రమున నిట్లున్నది-

"జాతవేదేతి గాయత్రీ త్ర్యంబకేతి శతాక్షరీ
సర్వతః సర్వదా పాతు రాహో జ్యోత్స్నాది షోడశీ."

మరియు నాస్తోత్రమందే-

"పంచవక్త్రాం దశభుజాం త్రపంచ నయనై ర్యుతాం"

అని [దేవీపర్వనజేయుచు] పదు నైదు శ్లోకములు గల శ్రీసూక్తము పదునైదు నేత్రములుగా జూపబడినది.

"ఆరోగ్యం భాస్కరా దిచ్ఛేత్ త్రీయ మిచ్ఛేద్ధుతాశనాత్" అను నార్యోక్తియు సూర్యునాశ్రయించి ఆరోగ్యమును [శాశ్వతత్వమును] అగ్ని నాశ్రయించి ధనమును పొందుమని సూచించు చున్నది.

జాతవేదమంత్రమనగా "తాం మ ఆవహ జాతవేదో" అని ప్రారంభింప బడు శ్రీసూక్తమనియు, "త్ర్యంబక" మంత్రమనగా "త్ర్యంబకం యజా మహే" అని ప్రారంభింపబడు మృత్యుంజయ మహామంత్రము" [శత రుద్రీయము - రుద్రాధ్యాయము - మహా న్యాసము" అనియు విదితమే. ఇవ్వటి సూర్యుడనగా- ఆదిత్యహృదయమంత్ర మున వర్ణింపబడిన అంతరాదిత్య పురుషుడనియు-హుతాశనుడనగా పైన పేర్కొన్నట్లు "జాతవేదమంత్రము" [శ్రీ సూక్తము] అనియు అవగత మగును. "అగ్నేర సత్యం ప్రథమం హిరణ్యం" అను శ్రుతి వాక్యమీ వివరణ ధృవపరచును.

ఈ విద్యకీయర్థమే ప్రతిపాదింపబడిన దనుటకు "శ్రీసూక్తపలశ్రుతి" యందు "ధనమగ్నిర్ధనంవాయుః ధనమింద్రో బృహస్పతిః వరుణో ధనమశ్నుతే" యను ధనప్రస్తావన ధృవపరచును.

[వేదవేదాంగ విద్యలు- పరలోక విజ్ఞానమునే గాక-ఇహలోకమునను ఉన్నతికి మార్గములు సూచించునను బృహదారణ్యకోపనిషత్సూక్తి ఇటజ్ఞప్తి యందుంచుకొనదగును.]

ఈ హిరణ్య విద్య "శ్రీసూక్తమున నున్నదని ఈ వచనము తెల్పుచున్నది. ఐనచో-ఈ మంత్రము జపము జేసినచో "లక్ష్మి" (సంపద) లభించునా! చాంచలమైన సంపదల్లు విశ్వసింతురుగాక. బుద్ధిజీవులు "తాం మ ఆవహ జాత వేదో" - "అంతరాయాశ్చ బాహ్యాశ్చ అలక్ష్మీం నాశయామ్యహం"-"యస్యాం హిరణ్యం విందేయం" అని స్పుట ముగా బఱ్ఱాచు "బిల్వ" [ఓషధి] ప్రస్తావన జేసిన సూక్తమునను-మంత్రి ముగా పరిగణింపక-ఆచరణ యోగ్య మగు నొక సర్వీకరణ [బాహ్య] ప్రక్రియ [పద్ధతి]గా గ్రహించి అయా ఓషధులను ప్రయోగించ - పాఠింప- జాతురు.

* * *

[గాయత్రీ మంత్రమునకు హిరణ్య విద్యావరమైన వ్యాఖ్యయు, గాయత్రి కిని మహాలక్ష్మీ స్వరూపమునకును, సీతకును ఐక్యతయు "రామాయణ రహస్యార్థము"ను [నాల్గవ] వ్యాసమున నివరకే జూపితిని.]

* * *

వశిష్ట ప్రోక్తమగు దారిద్ర్య దహన స్తోత్రము గమనించినచో హిరణ్య విద్యకు శివునకు సంబంధమును, శంక రుని "గీర్వాణవేతి గరుడధ్వజ సుందరేతి శాకంబరేతి శశిశేఖర వల్లభేతి, సృష్టి స్థితి ప్రళయ కేళిషు సంస్థితాయా, తస్యై నమస్త్రిభువనైక గురో స్త్రిజగ్జ్యై" యను తనకథారాస్తవ ప్రస్తావన గమనించినచో, లక్ష్మీ- పార్వతీ- హైమవతీ-బ్రహ్మ విద్యల కును సంబంధమును గలదని స్పష్ట మగును.

ఇంకను ప్రబలతరమైన సాక్ష్యము నాకదాని నుదహరించుట యత్కించి త్పందేహ నివృత్యర్థమే యగును. ఈ హిరణ్య విద్యను సూచించుటకే శివుని అర్చారూపము లింగ-యోని-రూపముల నుండుట. "ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణో రూపకల్పనం"— అను సూక్తి ననుసరించి కల్పింపబడిన ఈ రూపము [ఈశ బిత్వర్య ఇతి చాతు త్వన్నమై-"యా ఈశ్వే సర్వైశ్వర్య వతీ పత్రతే" యను నిర్వచనమునను రించిన ఈ ప్రతిష్ఠాపన] పార్వతీ పరమేశ్వరులను "లింగ - యోని" రూపములందుచుటకు హేతువిట్లు.

లింగమనగా"లింగంచిహ్నా శేపసోః"- "వరాంగం మూర్ధ గుహ్య యోః" "రహస్యో పస్థయోర్గుహ్యం"-"ప్రకృతి

ప్రగతి పథము

—వీరబత్తిని శ్రీశైలం

ఎవరు యిక్కడ నవాలు!
ఎవరు యిక్కడ గరీబు!!
అందరము ఒక్కటే
ఇందిరా రాజ్యములో!
దేశమే బంగారు
దేవతగ వెలుగాలి
ప్రగతి మార్గములోన
ప్రజలంత నడువాలి.
పల్లెలన్నియు స్నేహ
మల్లెలై విరియాలి
తెలుగింటిలో తీయ
తేనెటలు గురియాలి.
ఎన్ని పుణ్యాపు వ్రతుకు
వెన్నెలల త్యాగమో!
ఎన్ని గుండెల రుధిర
మీనాటి భోగమో!
ఎంద రెందరొ వ్రతుకు
బంధాలు బాపుకొని
భారతావని దాస్య
బంధాలు త్రెంచారు.
వారి దారిలో దేశ
వాసు లెల్లరు శాంతి
గోరి వ్రతికిన చాలు!
వారి ఆత్మకు శాంతి.

ర్యోని లింగేచ" యను నిఘంటూక్తుల వలన ["రహస్యము- ప్రధాన ము- ప్రకృతి" యను నర్థములను] "శృం గారాదౌపాసే వీర్యే పారదే బ్రహ్మ వర్చసే రేతస్యాస్వాదనే హేమ్ని విద్యాసే అమృత శబ్దయోః" అనుసన- అమృత ప్రస్తావన వలనను, "తద్రసం పారదం దివ్యం మృత్యు దారిద్ర్య నాశనం" "శివ వీర్యం పారదస్యాత" అను వైద్యక శబ్దోత్పత్తి వలనను పారదమును [గ్రహించుచని] సూచిం చుటయును, "యోని శ్రీణాం భగస్థానే తామ్రకే పరిపణే అపిచ"యను నిఘం టూక్తివలన "తామ్రమును [గ్రహిం చుచని] సూచించుటయును, "ఆరాధనం సాధనేస్యా దవాప్తౌ తోషణేపిచ యను నిఘంటూక్తి వలన ఆరాధన యనగా" సాధనముగా [గ్రహింపుడని] సూచిం చుటయును, "యోగస్సన్న హనోపాయ ధ్యాన సంగతి ముక్తిషు" అనునైఘంటి కోక్తివలన "యోగ" మనగా [సం యోగ చిహ్నములైన అవయవములు] సన్నహనము-ఉపాయము అను నర్థము లను [గ్రహింపుడని] సూచించుట యును, గా గ్రహించి ["భగ శ్రీకామ మాహాత్మ్య, వీర్య యత్నార్కకీర్తిషు" యను నైఘంటికోక్తి వలన "భగవత్" శబ్దమునకు-యత్నమను నర్థము ను గ్రహించినచో.]

పారదమును, తామ్రమును, సాధన ములు గా గ్రహించి సన్నిహనము" వలన [ఉపాయమువలన] చే యు యత్నముగా నర్థాంతరము నిర్దేశించు కొనినచో-హైమవతీ విద్యను పొందు టకు ప్రయత్నించుడని సూచించుటయే యగును గాన- లింగ-యోని - రూప ప్రతిష్ఠాపన "హైమవతీ విద్యారహస్య" నిరూపణార్థమే [వివరణార్థమే] యగును.

* * *

అమృత విద్యయు, హిరణ్య విద్యయు-ఇచట రూపమున [శివా శివులకే జేరము నిట క్షప్తియందుంచు కొనవలయును] నిక్షేపింపబడి యున్న దనుట కింక నొక ప్రమాణమును జూపుదును.

ఋగ్వేదోక్త దేవీ సూక్తము-

అహం రుద్రే భిర్వసుభిశ్చరా
మ్యహ మాదిత్యై రుత విశ్వ దేవైః
అహం మిత్రావరుణో భాభిభర్మ్యహ
మింద్రాగ్నీ మహ మశ్వినోభా
అహం సోమ మాహనసం
బిభర్మ్యహం
త్వష్టారముత పూషణం భగం
అహం దధామి ద్రవిణం హవిష్మతే
సుప్రాచ్యేయజమానాయ సున్వతే
అహం రాష్ట్రీ సంగమనీ వసూనాం
చికితుషీ ప్రథమాయజ్ఞా యానామ్"

ఈ సూక్తమున మిగిలియున్న భాగము "అమృత విద్యావివరణమున" నుదహరింతును.]

తాత్పర్యమిట్లు :—

నేను రుద్రులను, వసువులను పోషించుచున్నాను. [నియమింప శక్తి గల దానను] నేనే ఆదిత్యులకును, విశ్వేదేవతలకును, అన్నాది సమృద్ధి గల్గించుదానను, అగ్నే మిత్రావరుణు లను, ఇంద్రాగ్నులను, అశ్వినీదేవత లను, త్వష్టను, పూషను, భగుని భరించుచున్నాను. సద్గతిప్రాప్తి కాంక్ష గల్గి యజ్ఞము [ప్రయత్నము] జేయు యజమానునికి ధనమిచ్చుదానను నేనే. యాజ్ఞికుని ప్రథమకామన యగు వసు వును [ధనమును] పొందించుటకు, సంగమకర్త్రిజీ యగు దైవశక్తిని నేనై యున్నాను.

"ఈ ప్రస్తావనమట్టి ఋగ్వేద కాలమునకే మాతృరూపమున శ్రీదేవతా రాధన యుండుటయేగాక, ప్రజలందు ధన సంపాదనాకాంక్ష [దానికొరకు సహజ మార్గములేగాక,] మజీపము [రౌషధ ప్రక్రియల మార్గమున ప్రయ త్నము, ఆయుర్వృద్ధికాంక్ష, దాని సాధించు ప్రయత్నము - అభిలాష-గల పనియు ప్రబల సాక్ష్యము లభించును. ఋగ్వేదమంత్రమగు శ్రీసూక్త వాఙ్మయము, కృష్ణ యజుర్వేదమంత్ర ముల తాత్పర్యము ప్రకటించిన తదుపరి మరల నీ విషయముపై వివరముల నందింతును.]

* * *

[ఇట గమనింపదగు ముఖ్యాంశ మొకటి గలదు:- భగవద్గీత యందు "విశ్వరూప సందర్శన" యను భాగము నను- శ్రీసూక్తమునను ఇందలి పద ములు-అర్థములు ప్రయోగింప బడినవి. అవియు హిరణ్య విద్యనే సూచించు నదుటకు-మరొక సందర్భమున-వివరణ మీయగలను]

* * *

బాహ్య జగత్తున అర్చా రూపమున వెలసిన శ్రీదేవి [లక్ష్మి] రూపము- "దేవీ సప్తశతి" ననుసరించి సకల దేవ తల తేజశ్శక్తులతో సమకూర్చ బడిన స్వరూపము [అతులం తత్ర తత్తేజస్సర్వ దేవ శరీరజం. ఏకస్థం తదభూన్నారీ వ్యాప్త లోకత్రయం త్విషా-యని దేవీ సప్తశతి] అష్టాదశభుజములతో విరాజిల్లు చున్నది. ఆ మహాలక్ష్మి రూపమునకు సమకూర్చింపబడిన ఆయుధములందే "హైమవిద్య" కుపయోగించు నోషధు లను గుప్తముగా నిక్షేపించిరి. ఆ ఆయుధ ములు దేవీ సప్తశతి ననుసరించి ఈ క్రమమున నున్నవి-

"ఆయుధాన్యత్ర వక్ష్యన్తే దక్షిణాదః కరక్రమాత్:-

ఓం-"అక్షమాలాకమండలు గదేషు
కులిశం పద్మంధనుః కుండికాం
దండం శక్తి మసించ చర్మ
జలజం ఘంటా సురాభాజనమ్
శూలం పాశ సుదర్శనంచ దధతీ
హస్తైః ప్రవాళ ప్రభాం
సేవే సైరభ మర్దినీ మిహ
మహాలక్ష్మీ సరోజ స్థితామ్"

[ఆ వదునెనిమిది, ఆయుధములలో దక్షిణ పార్శ్వమునగల నవసంఖ్యలను పారద బంధన మూలికలుగను, వామ పార్శ్వమున చతుస్సంఖ్యలు రసశస్త్ర కరులగు ఓషధులుగను, శేషము పంచ సంఖ్యాకములు-రసాయనికపదార్థములు గను-నిరూపించుటకై శ్రీవిద్యా పాద మను వ్యాసములు మరికొన్ని వివరము లతో-మరల ప్రకటింపగలను.]

ఇది నా స్వకపోలకల్పనము గాదు. నిత్యనూతన సిద్ధులీ విద్యకు ఓషధీ పర మగు వాఙ్మయమును నొనర్చి, నాకార్యము సుకరమొనర్చిరి.

అలీయావర్‌జంగ్

(శివ పేజీ తరువాయి)

